తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
మంగళవారం
24 నవంబర్ 2026
పేజీలు : 8
Follow :

ప్రజావాణికి రాని ఫిర్యాదులు

అవగాహన లేకనా..?, సమస్యలు లేవా..?

పెద్ద కొడఫల్ నవంబర్ 23 (జనంసాక్షి):
మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం నోడల్ అధికారి (ఎంపీడీవో) అభినవ్ చందర్ అధ్యక్షతన నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి స్పందన కరువైంది. ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి ఒక్క అర్జీ కూడా రాకపోవడం గమనార్హం. ఉదయం నుండే అధికారులు కార్యాలయంలో అందుబాటులో ఉండి ప్రజల కోసం ఎదురుచూసినప్పటికీ, ఫిర్యాదుదారులు ఎవరూ ముందుకు రాలేదు. ప్రజావాణికి సంబంధించి ప్రజల్లో సరైన



అవగాహన లేకపోవడం వల్లే అర్జీలు రాలేదా లేక మండలంలో సమస్యలు లేవా అనే చర్చ స్థానికంగా జరుగుతుంది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ మండల అధికారి కిషన్, ఎంపీఓ లక్ష్మీకాంత్ రెడ్డి, డిప్యూటీ తహశీల్దార్ షరీఫ్, హౌసింగ్ ఏఈ జ్యోతి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ రామ్ పటేల్, ప్రొహిబిషన్ ఎక్సైజ్ సిబ్బంది, తదితరులు ఉన్నారు.



ప్రజావాణి దరఖాస్తులు నిర్ణీత గడువులోగా పరిష్కరించాలి

కలెక్టర్ గరిమ అగ్రవాల్

రాజన్న సిరిసిల్ల బ్యూరో, నవంబర్ 23 (జనంసాక్షి);
ప్రజావాణికి వచ్చే దరఖాస్తులను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం ప్రజావాణి నిర్వహించగా జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు.మొత్తం 120 దరఖాస్తులు రాగా, సంబంధిత శాఖల అధికారులకు అందజేసి, త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రజావాణికి వచ్చే దరఖాస్తులు నిర్ణీత సమయంలోగా పరిష్కరించాలని ఆదేశించారు.సిరిసిల్ల ఆర్డీఓ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో 03 దరఖాస్తులు రాగా, ఆయా శాఖల అధికారులకు అందజేసి,పరిష్కరించాలని ఆదేశించారు.అలాగే వేములవాడ ఆర్డీఓ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో 05 దరఖాస్తు రాగా,ఆయా శాఖల అధికారులకు అందజేసి పరిష్కరించాలని ఆదేశించారు.రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆయా రెవెన్యూ డివిజన్ల కార్యాలయాలు, ఎంపీడీఓ కార్యాలయాల్లో ప్రజావాణి కొనసాగుతుందని, స్థానిక ప్రజలు తమ అర్జీలు అందించాలని జిల్లా కలెక్టర్ సూచించారు.అన్ని చోట్ల అప్లికేషన్లు ఆన్లైన్ చేస్తారని పేర్కొన్నారు.

ఉత్తునూర్ ఎస్సీ కాలనీలో

పారిశుద్ధ్యం అస్తవ్యస్తం!

- డ్రైనేజీల్లో పేరుకుపోయిన చెత్తాచెదారం..
- దుర్వాసనతో ఉక్కిరిబిక్కిరి అవుతున్న కాలనీవాసులు
- దోమల స్వైరవిహారం.. వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉన్నా పట్టించుకోని అధికారులు!

సదాశివనగర్, నవంబర్ 23 (జనంసాక్షి):
సదాశివనగర్ మండలం ఉత్తునూర్ గ్రామంలోని ఎస్సీ కాలనీలో పారిశుద్ధ్య పరిస్థితులు పూర్తిగా అస్తవ్యస్తంగా మారాయి. కాలనీలోని డ్రైనేజీల్లో మురుగు, చెత్తాచెదారం పేరుకుపోయి తీవ్ర దుర్వాసన వెదజల్లుతోంది. మురుగు నీరు సక్రమంగా ప్రవహించకపోవడంతో దోమలు విపరీతంగా పెరిగి కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాల్సిన పారిశుద్ధ్య నిర్వహణ గాలికి వదిలేశారనే విమర్శలు వినిపిస్తున్నాయి. మురుగు కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాల్సిన బాధ్యత అధికారులపై ఉన్నప్పటికీ, పరిస్థితులు చూస్తుంటే పర్యవేక్షణ కొరవడినట్లు స్పష్టమవుతోంది. చెత్తాచెదారం తొలగించకపోవడం, డ్రైనేజీలను శుభ్రం చేయకపోవడం వల్ల



కాలనీ అంతటా అపరిశుభ్ర వాతావరణం నెలకొంది.ఇదే పరిస్థితి కొనసాగితే దోమల ద్వారా వ్యాపించే వ్యాధులతో పాటు ఇతర అనారోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని స్థానికులు **వార్తా లోపలి పేజీలో**

మేడిపల్లి గ్రామ పంచాయతీ నిధుల దుర్వినియోగంపై విచారణ జరిపించండి



మేడిపల్లి,నవంబర్ 23 (జనంసాక్షి):
జగిత్యాల జిల్లాలోని మేడిపల్లి మండల కేంద్రంతో పాటు సారంగాపూర్ మండలం లోని సంబంధిత గ్రామపంచాయతీలలో గతంలో పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహించిన శ్రీ రామడుగు సంతోష్ రావు హయాంలో ప్రభుత్వ నిధుల వినియోగం, అభివృద్ధి పనుల నిర్వహణ, నిర్మాణ పనులు, పారిశుద్ధ్య పనులు తదితర అంశాల్లో అవకతవకలు జరిగాయనే ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపిం చాలని కోరుతూ మాజీ జవాన్, మెట్టు ప్రకాష్ జిల్లా కలెక్టర్‌కు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. పంచాయతీ నిధుల వినియోగం, అభివృద్ధి పనుల నాణ్యత, పనుల నిర్మాణ అంచనాలు, ఖర్చుల వివరాలు, బిల్లులు, ఇతర ఆర్థిక లావాదేవీలపై సమగ్రంగా పరిశీలన జరపాలని ఫిర్యాదులో కోరారు. ప్రభుత్వ నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులు వాస్తవంగా పూర్తయ్యాయా? పనులకు కేటాయించిన నిధులు సక్రమంగా వినియోగించారా? అవకతవకలు జరిగాయా? ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయానికి నష్టం వాటిల్లిందా? అనే అంశాలపై విచారణ చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.అలాగే పనులకు సంబంధించిన బిల్లులు, వోచర్లు, చెక్కులు, చెల్లింపు రసీదులు, పంచాయతీ రికార్డులు, బ్యాంకు లావాదేవీలను, అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించి, రికార్డుల్లో ఉన్న వివరాలకు క్షేత్రస్థాయి పరిస్థితులకు మధ్య వ్యత్యాసాలున్నాయా అనే విషయాన్ని నిర్ధారించాలని పేర్కొన్నారు.ప్రజా అవసరాల కోసం వినియోగించాల్సిన ప్రభుత్వ నిధులు దుర్వినియోగం కాకుండా చూడాలని, విచారణలో అక్రమాలు నిర్ధారణ అయితే బాధ్యులపై శాఖాపరమైన చర్యలతో పాటు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదుదారు జిల్లా కలెక్టర్‌ను కోరారు.

హెచ్ఐవీ నియంత్రణలో కామారెడ్డి జిల్లాకు 'సురక్షిత్' గుర్తింపు

95-95-95 లక్ష్యాల సాధన దిశగా విశేష పురోగతి.. జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 23 (జనంసాక్షి)
హెచ్ఐవీ/ఎయిడ్స్ నిర్ధారణ, నియంత్రణ, నివారణ కార్యక్రమాల అమలులో కామారెడ్డి జిల్లా విశేష ప్రగతి సాధించి 'సురక్షిత్' కేటగిరీలో గుర్తింపు పొందడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ పేర్కొన్నారు. జాతీయ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ నిర్దేశించిన 95-95-95 లక్ష్యాల సాధన దిశగా జిల్లా గణనీయమైన పురోగతి సాధించడం గర్వకారణమన్నారు.ఈ సందర్భంగా సోమవారం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో (ఐడీఓసీ) తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ అనురాధ, అదనపు డైరెక్టర్ ఫణిరేఖ, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జె. వెంకటి తదితర అధికారులు జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) ఎన్.వై.వి. గిరిని మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేసి సన్మానించారు.





కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జి
సందీప్‌ను కలిసిన ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్



గోదావరిఖని, జనంసాక్షి :తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల నూతన ఇంచార్జ్ గా నియమితులైన బి.ఎం. సందీప్ ను తెలంగాణ రాష్ట్ర సలహాదారులు హర్కర వేణుగోపాల్ రావు, ఏఐసిసి కార్యదర్శి వంశీ చాంద్ రెడ్డితో కలసి పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు, రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ , కాంగ్రెస్ పార్టీ నాయకులతో సోమవారం కలిశారు. ఈ సందర్భంగా సందీప్ కు హృదయపూర్వక అభినందనలు తెలిపారు.ఎమ్మెల్యే, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కార్పొరేటర్ ముస్తఫా, మున్సిపల్ కార్పొరేషన్ మాజీ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, సీనియర్ నాయకులు బొంతల రాజేష్, కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ అధ్యక్షులు ఆసిఫ్ పాషా, కార్పొరేటర్ దులికట్ట సతీష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు రమేష్, ఉన్నారు.

ఉమ్మడి జిల్లా స్థాయి స్విమ్మింగ్ ఎంపిక పోటీలు ముగింపు



కరీంనగర్ కల్చరల్, నవంబర్ 23, (జనం సాక్షి)కరీంనగర్ జిల్లా క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో జ్యోతినగర్‌లోని సెయింట్ ఆల్ఫోన్స్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఉమ్మడి జిల్లా స్థాయి ఎస్‌జీఎఫ్ అండర్-19 స్విమ్మింగ్ ఎంపిక పోటీలు విజయవంతంగా ముగిశాయి. కరీంనగర్, పెద్దపల్లి, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల జిల్లాలకు చెందిన బాలబాలికలు ఈ పోటీల్లో పాల్గొని ప్రతిభ చాటారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఫాదర్ సంతోష్ కుమార్, జిల్లా ఎస్‌జీఎఫ్ కార్యదర్శి ఎల్. బన్సీలాల్ క్రీడాకారులను పరిచయం చేసుకుని పోటీలను ప్రారంభించారు. విద్యార్థుల్లోని క్రీడా ప్రతిభను వెలికితీయడానికి ఎస్‌జీఎఫ్ పోటీలు దోహదపడతాయని, క్రమశిక్షణతో సాధన చేసి రాష్ట్రస్థాయిలో విజేతలుగా నిలవాలని వారు ఆకాంక్షించారు. పోటీల నిర్వహణలో పీడీలు అశోక్, విష్ణువర్ధన్, రాజశేఖర్, నరేష్, రాజు, శ్రీనివాస్, కోచ్ భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ భీమా గొప్ప పథకం



సిరికొండ నవంబర్ 23 (జనం సాక్షి): ఇందిరమ్మ భీమా పథకం చాలా గొప్పదని కాంగ్రెస్ పార్టీ రూరల్ యూత్ అధ్యక్షుడు ఏ శాల తుంపల్లి మహేందర్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని అన్నారు. ప్రభుత్వం నిరుపేదలకు కొండంత అండగా ఉండేందుకు ఇందిరమ్మ భీమా పథకం అమలు చేయడం అభినందనీయమనీ అన్నారు.రూరల్ ఎమ్మె ల్యే భూపతి రెడ్డి సహకారంతో గ్రామం అభివృద్ధి పథంలో నడుస్తుందని అన్నారు.కారక్రమంలో రూరల్ ఉపాధ్యక్షుడు మోతే నవీన్ రెడ్డి, జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి ఆకాష్ రెడ్డి, సతీష్ రెడ్డి, సాగర్ రెడ్డి, వంశీ నాయక్,గణేష్ తదితరులు ఉన్నారు.

సంపాదించే వ్యక్తి మరణిస్తే ,కుటుంబం రోడ్డున పడకుండా ఇందిరమ్మ జీవిత బీమా
రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి



గోదావరిఖని, జనంసాక్షి :సంపాదించే వ్యక్తి మరణిస్తే ఆ కుటుంబం రోడ్డున పడకుండా ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ఆదుకుంటుందని రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి అన్నారు. సోమవారం 46 వ డివిజన్ ఇందిరా నగర్ లో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం పోస్టర్, కర పత్రాలు ఆవిష్కరించడంతో పాటు లబ్దిదారుల వివరాల నమోదు ప్రక్రియ ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం కింద నామినీలకు రూ 5.00 లక్షల ఆర్థిక భరోసా లభిస్తుందని అన్నారు. ఈ పథకానికి అందరూ అర్హులే అయినప్పటికీ ముందుగా రేషన్ కార్డు ఉన్న వారి వివరాలు నమోదు చేసుకోవడం జరుగుతుందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికలకు ముందు ఈ పథకం గురించి ఎలాంటి హామీ ఇవ్వనప్పటికీ ప్రజల సంక్షేమం గురించి ఆలోచించి రూప కల్పన చేశారని అన్నారు. ఎలాంటి ప్రీమియం చెల్లించవలసిన అవసరం లేకుండా బీమా పరిహారం చెల్లించే పథకం తెలంగాణ రాష్ట్రంలో తప్పా దేశంలో మరెక్కడా లేదని అన్నారు. రేషన్ కార్డు , ఆదార్ కార్డు , నామినీ వివరాలు , మొబైల్ నెంబర్ వివరాలు ఇచ్చి ఈ పథకంలో నమోదు చేసుకోవచ్చని అన్నారు . కుటుంబ సభ్యులలో ఎంతమంది నైనా నామినీ గా పెట్టుకునే సౌలభ్యం ఉందని అన్నారు. ప్రజలు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) , రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె. అరుణ శ్రీ మాట్లాడుతూ ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం పై ప్రజల్లో అవగాహన పెంపొందించడానికి విస్తృత ప్రచారం చేస్తున్నామని అన్నారు. ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకంలో ప్రజలు వివరాలు నమోదు చేసుకోవడానికి వీలుగా ప్రతి డివిజన్ లో ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 6.0 0 వరకు ప్రత్యేక శిబిరాలు పని చేస్తాయని అన్నారు. ప్రజలు సంయమనం పాటించి నగర పాలక సంస్థ సిబ్బందికి సహకరిస్తూ వివరాలు నమోదు చేయించుకోవాలని అన్నారు. కాగా ఈ సందర్భంగా స్మార్ట్ రేషన్ కార్డు ల పంపిణీ కూడా ప్రారంభించినట్లు రామగుండం మండల తహశీల్దార్ రవీందర్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి , సెక్రెటరీ మహేశ్వర్ రెడ్డి , ఇంచార్జ్ ఎ సి పి నవీన్ , సూపరింటెండెంట్ పబ్బాల శ్రీనివాస్ , సీనియర్ అసిస్టెంట్ సాగర్ తదితరులు పాల్గొన్నారు. అనం తరం 47 వ డివిజన్ బాలాజీ నగర్ లో ఏర్పాటు చేసిన శిబిరాన్ని కూడా మేయర్ ప్రారంభించారు . ఈ సందర్భంగా స్థానిక కార్పొరేటర్ దాసరి సాంబ మూర్తి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం పై అవగాహన కల్పించడంతో పాటు వివరాలు నమోదు చేశారు.

దీక్షా దివస్ సభను చారిత్రాత్మకంగా నిర్వహించాలి
నవంబర్ 29న సభకు భారీగా జన సమీకరణ చేయాలి : గంగుల కమలాకర్, డాక్టర్ సంజయ్



కరీంనగర్ టౌన్, నవంబర్ 23, (జనం సాక్షి)తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కేసీఆర్ చేపట్టిన ఆమరణ నిరాహార దీక్ష ఉద్యమ చరిత్రలో చారిత్రాత్మక ఘట్టమని మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్, కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ అన్నారు. నవంబర్ 29న నిర్వహించనున్న దీక్షా దివస్ సభను ఘనంగా నిర్వహించేందుకు పార్టీ నాయకులు, కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.సోమవారం గాంధీనగర్ చింతకుంటలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో గంగుల కమలాకర్ అధ్యక్షతన నిర్వహించిన ముఖ్య నాయకుల సమావేశంలో డాక్టర్ సంజయ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సభ ఏర్పాట్లు, నియోజకవర్గం నుంచి భారీగా జన సమీకరణ, పార్టీ శ్రేణుల భాగస్వామ్యంపై నాయకులకు దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా గంగుల కమలాకర్ మాట్లాడుతూ పార్టీలో ప్రతి కార్యకర్తకు సముచిత గౌరవం, ప్రాధాన్యత ఉంటుందని, చిన్నా పెద్దా అనే తేడా లేదన్నారు. శరీరంలోని ప్రతి అవయవం ఎంత ముఖ్యమో పార్టీలో ప్రతి నాయకుడు, కార్యకర్త కూడా అంతే ముఖ్యమని పేర్కొన్నారు. నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరూ తన కుటుంబ సభ్యులేనని, పార్టీ బాధ్యతలను కుటుంబ బాధ్యతగా భావించి పనిచేయాలని సూచించారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు.2009 నవంబర్ 29న కరీంనగర్ గడ్డపై కేసీఆర్ చేపట్టిన ఆమరణ నిరాహార దీక్షతో తెలంగాణ ఉద్యమం కీలక మలుపు తిరిగిందని గంగుల గుర్తుచేశారు. ఆ దీక్షతో విద్యార్థులు, యువత, ఉద్యోగులు, ప్రజలు పెద్ద ఎత్తున ఉద్యమంలో భాగస్వాములయ్యారని, ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు అనుకూల పరిస్థితులు ఏర్పడ్డాయని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కేసీఆర్ కరీంనగర్ అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యతనిచ్చి రహదారులు, మౌలిక సదుపాయాల కల్పనకు నిధులు కేటాయించారని పేర్కొన్నారు.డాక్టర్ సంజయ్ మాట్లాడుతూ బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో తెలంగాణ అభివృద్ధి, తలసరి ఆదాయంలో దేశంలో అగ్రస్థానానికి చేరుకుందని, రాష్ట్ర తలసరి ఆదాయం సుమారు రూ.4.20 లక్షలకు చేరడం ప్రగతికి నిదర్శనమని అన్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాలతో పోలిస్తే తెలంగాణ తలసరి ఆదాయం అధికంగా ఉందని పేర్కొన్నారుకరీంనగర్ అభివృద్ధి గురించి మాట్లాడే బీజేపీ నాయకులు ముందుగా ప్రజా సమస్యలపై దృష్టి సారించాలని సూచించారు. రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణం వంటి పనులపై దృష్టి పెట్టకుండా రాజకీయ విమర్శలు, పాదయాత్రలతో కాలం గడపడం సరికాదన్నారు. రైతుల సాగునీరు, విద్యుత్ సమస్యలు, నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు, విద్యార్థుల భవిష్యత్తుపై పోరాడాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు రావాల్సిన నిధులు, హక్కుల విషయంలో బాధ్యతగా వ్యవహరించాలని డిమాండ్ చేశారు.పార్టీ యువత సోషల్ మీడియాలో చురుగ్గా ఉండాలని, బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని డాక్టర్ సంజయ్ పిలుపునిచ్చారు. ప్రత్యర్థి పార్టీల ప్రచారాలను వాస్తవాలతో తిప్పికొట్టాలని సూచించారు. నవంబర్ 29న జరిగే దీక్షా దివస్ సభకు కరీంనగర్ నియోజకవర్గంలోని ప్రతి గ్రామం, ప్రతి డివిజన్ నుంచి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీగా తరలివచ్చేలా సమన్వయంతో పనిచేయాలని గంగుల కమలాకర్, డాక్టర్ సంజయ్ కోరారు.ఈ సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, ప్రజా ప్రతినిధులు, వివిధ విభాగాల బాధ్యులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థులు సృజనాత్మకతను పెంపొందించుకోవాలి



సిరికొండ, నవంబర్ 23(జనం సాక్షి): విద్యార్థులు మహాత్మా జ్యోతిరావు పూలే స్ఫూర్తితో ఎదగాలని సత్యశోధక్ ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ రావుట్ల నర్సయ్య అన్నారు.సోమవారం సత్యశోధక్ పాఠశాల, మైలారం, సిరికొండలో మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా స్మారక సిరికొండ మండల స్థాయి ప్రజ్ఞా పాటవ పోటీలు ఘనంగా నిర్వహించారు.ముందుగా ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.సిరికొండ మండల విద్యాధికారి పి. రాములు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ....విద్యార్థులు పట్టుదలతో ప్రణాళిక బద్ధంగా చదివితే ఉన్నత స్థాయిలో ఉంటారని ఆయన అన్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు ఇలాంటి పోటీలు ఎంతగానో దోహదపడతాయని ఎస్సై రామకృష్ణ పేర్కొన్నారు. విద్య అనేది కేవలం పాఠ్యపుస్తకాలు, పరీక్షలకే పరిమితం కాకుండా విద్యార్థుల్లో సృజనాత్మకత, ఆలోచనా శక్తి, ఆత్మవిశ్వాసం, సామాజిక బాధ్యతలను పెంపొందించాలని సూచించారు. డిఎఫ్ బాలయ్య మాట్లాడుతూ .....విద్యార్థుల జీవితంలో క్రమశిక్షణ, పట్టుదల, ఆత్మవిశ్వాసం ఎంతో ముఖ్యమైనవని చెడు అలవాట్లకు, ప్రతికూల ప్రభావాలకు దూరంగా ఉంటూ తమ సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు .సమాజం పట్ల బాధ్యతాయుతంగా మెలగాలని , విద్యార్థులు మంచి పౌరులుగా ఎదిగి సమాజ అభివృద్ధిలో భాగస్వాములు కావాలనిప్రోత్స హించారు.కార్యక్రమంలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రతి కుటుంబానికి బీమా భద్రత కల్పించడమే లక్ష్యం

: సర్పంచ్ ఎడ్ల ఆదిత్య



మంథని, నవంబర్ 23, (జనంసాక్షి) : నిరుపేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక భద్రత కల్పించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం నమోదు ప్రక్రియా పోతారం గ్రామంలో ప్రారంభమైంది. సోమవారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ ఎడ్ల ఆదిత్య ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. కుటుంబానికి జీవనాధారంగా నిలిచే సంపాదించే సభ్యుడికి జీవిత బీమా రక్షణ కల్పించడం ద్వారా ఆ కుటుంబానికి ఆర్థిక భరోసా అందించడమే ఈ పథకం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. పథకం కింద అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల జీవిత బీమా సౌకర్యం కల్పించనున్నట్లు వివరించారు. కుటుంబంలో సంపాదించే సభ్యుడి వయస్సు 18 నుంచి 59 సంవత్సరాల మధ్య ఉండాలని, 1967 నవంబర్ 19 నుంచి 2008 నవంబర్ 18 మధ్య జన్మించిన వారు ఈ పథకానికి అర్హులని పేర్కొన్నారు. వయస్సు నిర్ధారణకు ఆధార్ కార్డులో నమోదైన పుట్టిన తేదీనే ప్రామాణికంగా తీసుకుంటారని తెలిపారు. పథకంలో నమోదు చేసుకునే సమయంలో బీమా పొందే వ్యక్తి ఆధార్ కార్డు జిరాక్స్ ప్రతితోపాటు కుటుంబ సభ్యులందరి ఆధార్ నంబర్లు, ఆహార భద్రత కార్డు లేదా రేషన్ కార్డు (ఉంటే), మొబైల్ నంబర్, నామినీకి సంబంధించిన వివరాలను సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. నామినీ వివరాలను నమోదు చేసేటప్పుడు ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా జాగ్రత్త వహించాలని కోరారు. గ్రామంలోని ప్రతి కుటుంబానికి ఈ పథకంపై అవగాహన కల్పించేందుకు వార్డు సభ్యులు చొరవ చూపాలని సర్పంచ్ సూచించారు. పథకం లక్ష్యం, అర్హతలు, నమోదు విధానం, అవసరమైన పత్రాల వివరాలను ప్రజలకు తెలియజేయాలని కోరారు. అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి అర్హులైన ప్రతి కుటుంబం ఈ పథకంలో నమోదు చేసుకునేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ పాలకవర్గ సభ్యులు , కాంగ్రెస్ పార్టీ నాయకులు, పంచాయతీ కార్యదర్శి , గ్రామస్థులు పాల్గొన్నారు.

అర్హులైన లబ్ధిదారులకు పెన్షన్ మంజూరు చేయండి

బిఆర్ఎస్ , సీపీఐ ఫ్లోర్ లీడర్స్ మేకల సమ్మయ్య యాదవ్, మార్కపురి సూర్య హెచ్చరిక



గోదావరిఖని, జనంసాక్షి : రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో సుమారు 3,500 పై చిలుకు దరఖాస్తులు చేయూత పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకుంటే సుమారు 600 పైచిలుకు దరఖాస్తులు రిజెక్ట్ చేయడం జరిగిందని అర్హత కలిగిన అప్లికేషన్లు కూడా రిజెక్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని బిఆర్ఎస్, సిపిఐ ఫ్లోర్ లీడర్లు మేకల సమ్మయ్య యాదవ్ మార్కపురి సూర్యులు అన్నారు. రామగుండం కార్పొరేషన్ పరిధిలోని కొంతమంది అర్హత ఉండి కూడా పెన్షన్ రాని దరఖాస్తుదారులతో మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు పోలీసులు రంగ ప్రవేశం చేసి కమిషనర్ దగ్గరికి తీసుకు వెళ్లడం జరిగింది అనంతరం కమిషనర్ గారికి అర్హులైన దరఖాస్తుదారులకు వెంటనే పెన్షన్ మంజూరు చేయాలని ధర్నాకు వచ్చిన వారందరి దరఖాస్తులను కమిషనర్ గారికి అందజేయడం జరిగింది . ఈ సందర్భంగా బిఆర్ఎస్ సిపిఐ ఫ్లోర్ లీడర్లు మేకల సమ్మయ్య యాదవ్ మార్కపురి సూర్యులు మాట్లాడుతూ రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ సంబంధించిన అర్హులైన టువంటి దరఖాస్తుదారులకు పెన్షన్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. రామగుండం మున్సిపల్ కమిషనర్ గారికి కేవలం కమిషనర్ కుర్చీ డబ్బు సంపాదించడానికి తప్ప, ప్రజలకు సేవ చేయడానికి కాదు అనే పద్ధతిలో వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఈరోజు వైట్ రేషన్ కార్డు ఉండి కూడా అనేకమంది పెన్షన్లు రిజెక్ట్ చేయడం జరిగిందని మరి మా ప్రభుత్వమే రేషన్ కార్డులను మంజూరు చేయడం జరిగిందని చెప్పే నాయకులకు ఒకటే ప్రశ్నలు వేస్తున్నాం మరి రేషన్ కార్డులు ఇచ్చిన సందర్భంలో మీరు బ్రోకర్లను పెట్టుకొని దొంగతనంగా రేషన్ కార్డులు ఏమైనా మంజూరు చేశారా నీతివంతంగా రేషన్ కార్డులను మంజూరు చేయలేదా ఒకవేళ నీతివంతంగానే రేషన్ కార్డులు మంజూరు చేసినట్లయితే ఈరోజు వైట్ రేషన్ కార్డు ఉన్నటువంటి వాళ్ళ దరఖాస్తులను ఎందుకు రిజెక్ట్ చేశారని ప్రశ్నించారు. ఇప్పటికైనా అధికారులు నిర్లక్ష్యాన్ని వదిలి కార్పొరేషన్ పరిధిలో అర్హత ఉండి కూడా మొన్న పెన్షన్లు రిజెక్ట్ అయిన దరఖాస్తుదారుల అందరి వివరాలను సేకరించి మరోసారి ఎంక్వయిరీ నిర్వహించి అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్ మంజూరు చేయాలని లేని పక్షంలో పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గౌతమ్ గోవర్ధన్, బిఆర్ఎస్ కార్పొరేటర్లు తాళ్ల రాజయ్య, రేఖా మహేష్, తోకల రమేష్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తాళ్లపల్లి మల్లయ్య, మడికొండ ఓదమ్మ, సిపిఐ జిల్లా సమితి సభ్యులు శనిగరపు చంద్రశేఖర్, కలవేని విజయలక్ష్మి, మండల శ్రీకాంత్ అలాగే పెన్షన్ దరఖాస్తుదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం నమోదు ప్రారంభం



ప్రతి కుటుంబానికి బీమా భద్రత కల్పించడమే లక్ష్యం: సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్

కమాన్‌పూర్, నవంబర్ 23 (జనంసాక్షి) : నిరుపేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక భద్రత కల్పించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం నమోదు ప్రక్రియ కమాన్‌పూర్ గ్రామంలో ప్రారంభమైంది. సోమవారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్ ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. కుటుంబానికి జీవనాధారంగా నిలిచే సంపాదించే సభ్యుడికి జీవిత బీమా రక్షణ కల్పించడం ద్వారా ఆ కుటుంబానికి ఆర్థిక భరోసా అందించడమే ఈ పథకం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. గ్రామంలోని ప్రతి కుటుంబానికి ఈ పథకంపై అవగాహన కల్పించేందుకు వార్డు సభ్యులు చొరవ చూపాలని సర్పంచ్ సూచించారు. అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి అర్హులైన ప్రతి కుటుంబం ఈ పథకంలో నమోదు చేసుకునేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మహమ్మద్ రఫిక్ సోహెల్, వార్డు సభ్యులు పచ్చునూరి రాజ్‌కుమార్, మెరుగు కుమార్, తూటి రాజు, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం నమోదు ప్రక్రియను పరిశీలించిన ఎంపీడీవో గంగుల సంతోష్ కుమార్



భీంగల్ నవంబర్ 23 జనం సాక్షి: ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ భీంగల్ మండలంలోని అన్నీ గ్రామాల్లో దరఖాస్తుల నమోదు, ఎన్రోల్మెంట్ ప్రక్రియను చేపట్టడం జరిగింది..దరఖాస్తుదారులు జీవిత బీమా ప్రక్రియకు వచ్చేటప్పుడు వారి యొక్క రేషన్ కార్డుకు ఆధార్ కార్డు జిరాక్స్ వివరణతో ఎవరికైతే బీమా పొందాలనుకునే వ్యక్తి వివరాలు వ్యక్తిగతంగా నమోదు చేయాలని, అదేవిధంగా నామిని సంబంధించిన వివరాలు కూడా అందజేయాలని కోరారు.భీంగల్ మండలం చెంగల్, పెద్దమ్మ కాడి తండా, బడా భీమ్ గల్ గ్రామాల్లో భీమా కార్యక్రమమును పరిశీలించారు.కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచు లు, ఉప సర్పంచ్ లు, ఏపీఓ నర్సయ్య కార్యదర్శులు వినయ్, మమత, రాహుల్ కంప్యూటర్ ఆపరేటర్ సంతోష్ పాల్గొన్నారు.

వృద్ధురాలికి వీల్ చైర్ అందజేత

జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ కు కృతజ్ఞతలు తెలియజేసిన వృద్ధురాలు



రాజన్న సిరిసిల్ల బ్యూరో, నవంబర్ 23 (జనంసాక్షి); వృద్ధురాలి ఇబ్బందిపై జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ స్పందించి,సమస్యకు పరిష్కారం చూపారు .సిరిసిల్ల పట్టణంలోని పద్మనగర్ కు చెందిన కొండ లలితవ్వ వృద్ధురాలు సోమవారం ఐడీఓసీకి రాగా,ఆమెతో జిల్లా కలెక్టర్ మాట్లాడారు.ఎక్కడి నుంచి వచ్చారు,ఏ సమస్యపై వచ్చారో అడిగి తెలుసుకున్నారు.జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించి వృద్ధురాలికి వీల్ చైర్ అందజేయాలని జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజంను ఆదేశించారు. వృద్ధురాలికి వెంటనే వీల్ చైర్ జిల్లా కలెక్టర్ అందజేశారు.తన సమస్య, ఇబ్బందిని అర్థం చేసుకొని మానవతా దృక్పథంతో స్పందించి వీల్ చైర్ అందించిన జిల్లా కలెక్టర్ కు వృద్ధురాలు కృతజ్ఞతలు తెలియజేశారు.

ఇందిరా గాంధీ జీవిత బీమా పథకం ప్రారంభించిన జూలపల్లి సర్పంచ్



కమాన్‌పూర్, నవంబర్ 23 (జనంసాక్షి) : పెద్దపల్లి జిల్లా కమాన్‌పూర్ మండలం జూలపల్లి గ్రామపంచాయతీ పరిధిలో ఐదు లక్షల ఇందిరా గాంధీ జీవిత బీమా పథకాన్ని జూలపల్లి సర్పంచ్ పోలుదాసరి వనిత సాయికుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. అర్హులైన వారందరూ ఐదు లక్షల ఇందిరా గాంధీ జీవిత బీమా చేయించుకోవాలని గ్రామ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కుటుంబ భద్రతకు ఇది ఎంతో అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గడ్డం రాజ మహేందర్, వార్డు సభ్యులు బొల్లం పల్లి సంతోష్ కుమార్, ఉద్దమారి పద్మ, ఇరుగురాల రాజు, ఇరుగురాల రమేష్, సొప్పరి సంతోష్ కుమార్, పంచాయతీ కార్యదర్శి గుమ్మడి సదయ్య, కారోబార్ భూమయ్య, గ్రామ ప్రజలు పాల్గొన్నారు

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం



జలాల్పూర్ న్యూస్ 23 నవంబర్ (జనం సాక్షి)జలాల్పూర్ గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం జలాల్పూర్ సర్పంచ్ శ్రీ గుండేటి మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ నందు ప్రారంభించబడినది ఇట్టి కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొ నడం జరిగినది.

మెట్ పల్లి ప్రజావాణిలో 12 దరఖాస్తుల స్వీకరణ

15 శాఖలకు చెందిన అధికారులు హాజరు



మెట్‌పల్లి: నవంబర్ 23 జనం సాక్షి:- మెట్‌పల్లి ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి వివిధ సమస్యలకు సంబంధించి మొత్తం 12 దరఖాస్తులు స్వీకరించినట్లు ఎంపీడీవో వి. మహేందర్ రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమానికి 15 శాఖలకు సంబంధించిన అధికారులు హాజరయ్యారని వెల్లడించారు. వివిధ శాఖలకు సంబంధించి అందిన దరఖాస్తుల వివరాలను వెల్లడించారు.శాఖల వారీగా మున్సిపాలిటీకి సంబంధించి 2, డీఈఓ 1, మైన్స్ 1, ఎంపీఓ 1, డిప్యూటీ తహసీల్దార్ 2, ఎంపీడీఓ 1, ఎంఆర్ఓ 3, ఏఈ (ఆర్డబ్ల్యూఎస్) 1 దరఖాస్తు అందినట్లు తెలిపారు.ప్రజలు తమ సమస్యలను ప్రజావాణి కార్యక్రమం ద్వారా అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కారం పొందాలని ఎంపీడీవో సూచించారు.

సింగరేణికి డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ల నమోదు



గోదావరిఖని, జనంసాక్షి :సింగరేణి రామగుండం-1 ఏరియా జీఎం కార్యాలయంలో పెన్షనర్ల సౌకర్యార్థం జీవన్ ప్రమాణ్ (డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్) నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆర్జీ-1 జీఎం డి. లలిత్ కుమార్, సీఎం పిఎఫ్ ఆర్‌సీ డాక్టర్ గోవర్ధన్ సమక్షంలో పెన్షనర్లకు సంబంధించిన డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్లను నమోదు చేశారు.పెన్షనర్లు ప్రతి సంవత్సరం తమ లైఫ్ సర్టిఫికెట్‌ను సమర్పించడం తప్పనిసరి. ఈ సర్టిఫికెట్ నమోదు ద్వారా అర్హులైన పెన్షనర్లకు పెన్షన్ నిరంతరాయంగా అందేలా అవసరమైన ప్రక్రియను పూర్తి చేయడం జరుగుతుంది. పెన్షనర్లకు ఇబ్బందులు కలగకుండా కార్యాలయంలో ప్రత్యేకంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ఓ టు జీఎం కె. చంద్రశేఖర్, పర్సనల్ మేనేజర్ రెడ్డిమల్ల తిరుపతి ,సీనియర్ పిఓలు శ్రావణ్ కుమార్, హన్మంతరావు, సెక్యూరిటీ అధికారి మురళీమోహన్ తదితరులు పాల్గొన్నారు.

గన్నేరువరం గ్రామ ప్రజలకు ముఖ్య గమనిక



గన్నేరువరం, నవంబర్ 23 (జనంసాక్షి): గన్నేరువరం గ్రామంలో ఇం దిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ఇంతకుముందే ప్రారంభి ంచడం జరిగింది. కావున గన్నేరువరం గ్రామంలోని ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని గ్రామ పంచాయతీ కార్యాల యం తెలియజేసింది.ఈ పథకం కోసం దరఖాస్తు చేసుకోవాలనుకునే వారు ఆధార్ కార్డు, రేషన్ కార్డు, మొబైల్ ఫోన్ తీసుకొని రావాలని సూచించారు. దరఖాస్తుకు చివరి తేదీ ఈ నెల 30వ తేదీ వరకు మాత్రమే ఉందని, కాబట్టి ప్రజలందరూ ఆలస్యం చేయకుండా ముందుగానే వచ్చి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

ప్రైవేటు స్కూల్‌కు దీటుగా ప్రభుత్వ స్కూల్

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బోనగిరి భాస్కర్



కమ్మర్పల్లి నవంబర్ 23(జనంసాక్షి) ప్రైవేటు స్కూల్ లకు దీటుగా ప్రభుత్వ పాఠశాలను తీర్చిదిద్దుతు,టెన్త్ ప్లస్ టు విధానంతో విద్యార్థులకు మెరుగైన విద్య అందుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చారిత్రాత్మకమైన నిర్ణయం తీసుకున్నారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బోనగిరి భాస్కర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సోమవారం రోజు మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కమ్మర్పల్లి గ్రామపం చాయతీ నూతన నిర్మాణానికి 30 లక్షల రూపాయలు,ఎంపీ యుఎస్ స్కూల్ కు 30 లక్షల రూపాయలు జెడ్పిహెచ్ఎస్ స్కూల్ కు 30 లక్షల రూపాయలు,కోనసముందర్ 70 లక్షల రూపాయలు,చౌటుపల్లి జడ్పిహెచ్ఎస్ 90 లక్షల రూపాయలు అమీన్ నగర్ 45 లక్షల రూపాయలు అమీన్ నగర్ గ్రామానికి సబ్ స్టేషన్ మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి బాల్కొండ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్,పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ మండల ప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపారు.గత ప్రభుత్వ హయాంలో మండలంలో ఎలాంటి అభివృద్ధి చేయకుండా ప్రజలను నిర్లక్ష్యం చేస్తూ అన్యాయం చేశారని విమర్శించారు. వితంతువులకు, ఒంటరి మహిళలకు,దివ్యాంగులకు ఒక్క పెన్షన్ కూడా ఇవ్వకుండా ఇబ్బందులు గురిచేశారని అన్నారు.ప్రజా ప్రభుత్వం పాలనలో ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్ మరెన్నో రకాలైనటువంటి సంక్షేమ పథకాలు అందుతున్నాయని అన్నారు. ఈ సమావేశంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పాలేపు నర్సయ్య,మాజీ వైస్ చైర్మన్ సుంకేట బుచ్చన్న,డిసిసి కార్యదర్శి బషీరాబాద్ మురళి బాల్కొండ యూత్ ఉపాధ్యక్షులు మేడిపల్లి రిత్వక్, జిల్లా కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు వెంకటి గణేష్, కమ్మర్పల్లి టౌన్ ప్రెసిడెంట్ సల్లూరి గణేష్,హాసకోత్తూర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు ఎడ్ల శ్రీకాంత్ పార్టీ మండలంలోని అన్ని గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సీనియర్ నాయకులు బుచ్చి మల్లయ్య,వేములవాడ జగదీష్,నరేందర్,శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన వారందరికీ పెన్షన్లు అందించాలి

మున్సిపల్ కార్యాలయం ఎదుట సీపీఐ ఆధ్వర్యంలో ధర్నా



సిరిసిల్ల టౌన్, నవంబర్ 23 (జనం సాక్షి): సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని 39 వార్డుల్లో అర్హులైన వారందరికీ పెన్షన్లు మంజూరు చేయాలని, చేనేత జౌళి శాఖ ద్వారా అక్రమంగా కార్డులు పొంది పెన్షన్లు పొందుతున్న అనర్హులను గుర్తించి తొలగించాలని డిమాండ్ చేస్తూ సీపీఐ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం మున్సిపల్ కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా సీపీఐ పట్టణ కార్యదర్శి పంతం రవి మాట్లాడుతూ సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో సుమారు 1,200 నుంచి 1,500 మంది అర్హులను అనర్హులుగా ప్రకటించడంపై మున్సిపల్ కమిషనర్ స్పష్టమైన వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. అర్హులైన వారికి పెన్షన్లు అందకుండా చేయడం అన్యాయమని అన్నారు.చేనేత జౌళి శాఖ కార్యాలయం అవినీతికి అడ్డాగా మారిందని ఆరోపిం చారు. చేనేత జౌళి శాఖ కార్డు పొందాలన్నా, ఆ శాఖ ద్వారా పెన్షన్ మంజూరు కావాలన్నా క మ్యూనిటీ ఫెసిలిటేటర్లకు (సీఎఫ్) లంచాలు ఇవ్వాల్సిన పరిస్థితి నెలకొందని విమర్శించారు. లంచాలు ఇవ్వని వారికి వివిధ కారణాలు చూపుతూ పెన్షన్లు రాకుండా చేస్తున్నారని ఆరోపించారు. ఈ వ్యవహారంపై ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.చేనేత లేదా పవర్‌లూమ్ రంగంతో ఎలాంటి సంబంధం లేని పలువురు చేనేత జౌళి శాఖ కార్డులు పొంది పెన్షన్లు పొందుతున్నారని ఆరోపిస్తూ, ఈ అంశంపై క్షేత్రస్థాయిలో సమగ్ర సర్వే నిర్వహించాలని డిమాండ్ చేశారు. అనర్హులను తొలగించి నిజమైన చేనేత, పవర్‌లూమ్ కార్మికులకు పెన్షన్లు అందించాలని కోరారు. అర్హులైన కార్మికులకు పెన్షన్లు అందకుండా చేస్తున్న చేనేత జౌళి శాఖ ఏడీని సస్పెండ్ చేయాలని పంతం రవి డిమాండ్ చేశారు.సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డుల్లో పెన్షన్లపై క్షేత్రస్థాయి సర్వే నిర్వహించి, అర్హులందరికీ న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు గుంటి వేణు, సోమ నాగరాజు, ఎనగందుల రాజు, సామల కృష్ణ, మంజుల తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ఉద్యమ చరిత్రను ప్రతి ఒక్కరికీ తెలియజేయాలి

కేసీఆర్ దీక్షతోనే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు

బీజం గంగుల కమలాకర్



కరీంనగర్ టౌన్, నవంబర్ 23, (జనం సాక్షి) తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కేసీ ఆర్ చేపట్టిన ఆమరణ నిరాహార దీక్ష ఉద్యమ చరిత్రలో కీలక ఘట్టమని మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంగుల కమలాకర్ అన్నారు. నవంబర్ 29న నిర్వహించనున్న దీక్షా దివస్ సభను విజయవంతం చేయాలని కోరుతూ సోమవారం బీఆర్ఎస్ నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్ ఆధ్వర్యంలో మంకమ్మతోటలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గంగుల కమలాకర్‌తో పాటు కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ పాల్గొని ప్రజలకు బొట్టుపెట్టి సభకు ఆహ్వానించారు.ఈ సందర్భంగా గంగుల మాట్లాడుతూ.. 2009 నవంబర్ 29న కేసీఆర్ కరీంనగర్ నుంచి చేపట్టిన ఆమరణ నిరాహార దీక్షతో తెలంగాణ ఉద్యమం మరింత ఉధృతమైందని, విద్యార్థులు, యువత, ఉద్యోగులు, ప్రజలు ఉద్యమంలో పెద్ద ఎత్తున భాగస్వాములయ్యారని తెలిపారు. ఆ దీక్ష తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు కీలక మలుపుగా నిలిచిందన్నారు. ఉద్యమంలో అమరులైన వారి త్యాగాలను, తెలంగాణ సాధన కోసం జరిగిన పోరాటాలను భావితరాలకు తెలియజేయాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు.దీక్షా దివస్ సభ ఒక రాజకీయ కార్యక్రమం మాత్రమే కాదని, తెలంగాణ ప్రజల ఆకాంక్షకు ప్రతిరూపమని పేర్కొన్నారు. అమరవీరుల కుటుంబాలు, ఉద్యమకారులు, విద్యార్థులు, మేధావులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనేలా సభను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇంటింటి ప్రచారానికి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందని, పలువురు సభకు తప్పకుండా హాజరవుతామని హామీ ఇచ్చారని చెప్పారు. మంగళవారం దప్పు చాటింపు ద్వారా మరింత విస్తృతంగా ప్రచారం నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ప్రజలంతా దీక్షా దివస్ సభలో భాగస్వాములై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్, మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్, ఏనుగు రవీందర్ రెడ్డి, కార్పొరేటర్లు గుగ్గిళ్ల జయశ్రీ, నలువాల పుష్పలత, గడ్డం ప్రశాంత్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు గందే మాధవి, నందేల్లి రమాదేవి, పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

గోదావరి హారతిని విజయవంతం చేయండి

ఉత్సవ సమితి రాష్ట్ర కార్యదర్శి వెంకటరమణ



గోదావరిఖని, జనంసాక్షి :ఈనెల 25వ తేదీన (బుధవారం) సాయంత్రం సమ్మక్క-సారలమ్మ జాతర స్థలం వద్ద నిర్వహించే గోదావరి హారతి కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని గోదావరి హారతి ఉత్సవ సమితి రాష్ట్ర కార్యదర్శి క్యాతం వెంకటరమణ కోరారు. గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాసాల కెల్లా పవిత్రమైన మాసం కార్తీక మాసం అని, శివ కేశవులు ఇరువురికి ప్రీతిపాత్రమైన మాసమని, ఈ మాసంలో గోదావరి నదిలో స్నానం, దీపారాధన వేయి జన్మల పుణ్య ఫలం అని, అదృష్టవశాత్తు మనమంతా గోదావరి తీరంలో జన్మించడం ఎన్నో జన్మల పుణ్యఫలమై ఉంటుందని అన్నారు. కార్తీక పౌర్ణమి మంగళవారం కృత్తికా నక్షత్రం కూడా కలిసి రావడం వలన దానిని మహా కార్తీ అంటారని, స్కంద పురాణం ప్రకారం నది దీపారాధన, నదీ స్నానం, శివకేశవ అర్చనలు కోటిరేట్ల పుణ్యఫలాన్ని ఇస్తాయని అన్నారు. కార్తీక పౌర్ణమి సందర్భంగా భక్తులకు కనీసం జల్లు స్నానమైన ఏర్పాటు చేయాలని, మున్సిపల్ వారికి విజ్ఞప్తి చేస్తూ పుష్కర నిధులతో ఇప్పటికే పలుచోట్ల గోదావరి ప్రాంతాలలో పనులు చేపట్టగా , ఇక్కడ మాత్రం ఇంకా అతిగతి లేదని, పాలకులకు హిందూ పండుగలు పట్ల ఏమాత్రం చిత్తశుద్ధి లేదని, కనీసం పౌర్ణమి సందర్భంగా నది శుభ్రత కూడా చేయించకపోవడం ఇందుకు నిదర్శనం అని అన్నారు.గోదావరి హారతి కార్యక్రమాన్ని 15 సంవత్సరాల నుండి కార్తిక మాసంలో నదిహారతుల కార్యక్రమానికి తెలంగాణలో శ్రీకారం చుట్టి ఇప్పటికీ కొనసాగిస్తూ వస్తున్నామని గోదావరి నదిమ తల్లికి నిత్య హారతులు చేపట్టాలని చేసిన విజ్ఞప్తుల మేరకు గత ప్రభుత్వము 2019 వ సంవత్సరం నుండి కార్తీక మాసంలో మొదటి 15 రోజులు బాసర ధర్మాపురి కాలేశ్వరం భద్రాచలంలో హారతిని అధికారికంగా నిర్వహిస్తుందని, ఈ ప్రభుత్వం కూడా కొనసాగిస్తుందని అయితే నాలుగు చోట్ల తో పాటు గోదావరి తీర ప్రాంతంలో దేవాలయాలు ఉన్న ప్రతి చోట ప్రభుత్వం అధికారికంగా హారతి కార్యక్రమాన్ని చేపట్టాలని అన్నారు.ఉత్సవ సమితి ప్రతినిధి తనుకు మంజుల మాట్లాడుతూ ఈనెల 25వ తేదీ బుధవారం రోజున కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పూజ్య పరబ్రహ్మానందగిరి స్వాముల వారు హాజరవుతారని, వారి ఆశీస్ ప్రసంగం ఉంటుందని, మహిళలు, భక్తులు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు.కార్తీక మాసంలో ముక్కోటి దేవతలు నదీమ తల్లిలో నిక్షిప్తమై ఉంటారని, నది స్నానము, దీపారాధన పరమ పవిత్రమైనదిగా చెప్ప పడుతుందన్నారు. భక్తులందరూ అధిక సంఖ్యలో బుధవారం సాయంత్రం హారతి కార్యక్రమంలో పాల్గొని నదిలో దీపాలు వదలాలని కోరారు. అనంతరం గోదావరి హారతి కరపత్రాలు ఆవిష్కరించడం జరిగింది. విలేకరుల సమావేశంలో ఖ్యాతం వెంకటరమ ణ,కార్పొరేటర్ ఆకారపు రేఖ, తణుకు మంజుల, తాటి పెల్లి వెంకన్న, గుండా మంజుల, గజెల్లీ వెంకటేశ్వర్లు, అంశాల వీరేశం, గుడిసెల విజయ్, మాదర బోయిన రాకేష్, దుబాసి వీరలింగం, రంగ రజిత తదితరులు పాల్గొన్నారు.

చలో ఢిల్లీని జయప్రదం చేయాలి

సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్. వీరయ్య



గోదావరిఖని, జనంసాక్షి : చలో ఢిల్లీని జయప్రదం చేయాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్, వీరయ్య అన్నారు. సోమవారం స్థానిక సిఐటియు ఆఫీసులో జిల్లా ప్రజా సంఘాల నాయకుల సమావేశం జరిగింది.ఇందులో ముఖ్యఅతిథిగా సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్, వీరయ్య పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం గత 12 సంవత్సరాలుగా కార్మికులకు నష్టం చేస్తూ యాజమాన్యాలకు, పెట్టుబడిదారులకు లాభం చేకూరుస్తూ అనేక పరిపాలన, విధానపరమైనటు వంటి నిర్ణయాలు తీసుకున్నదని, దీని మూలంగా కార్మిక వర్గం తీవ్రంగా నష్టపోతుందని అన్నారు. కార్మికులకు నష్టం చేసి కార్పొరేట్లకు లాభం చేసే 4 లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలని, కార్మికులకు కనీస వేతనం నెలకు 42 వేల రూపాయలు నిర్ణయించాలని, సింగరేణి, ఎన్టీపీసీ, రైల్వే, ఎల్ఐసి, బ్యాంకులు తదితర ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలని, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని, అంగన్వాడి, ఆశా, ఐకెపి తదితర స్కీం వర్కర్స్ ను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, అసంఘటి రక్తరంగ కార్మికులకు సమగ్ర చట్టం చేయాలని, పెరుగుతున్న నిత్యవసర వస్తువుల సరుకుల ధరలను నియంత్రించాలని తదితర డిమాండ్ల తో సిఐటియు ఆల్ ఇండియా కమిటీ ఆధ్వర్యంలో డిసెంబర్ 1, 2, 3 తేదీల్లో ఆక్యుపై ఢిల్లీ పేరుతో భారీ ప్రదర్శన, రామ్ లీలా మైదానంలో భారీ బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుందని, కార్మిక హక్కుల, సౌకర్యాల రక్షణ కోసం, వేతనాల పెంపుదల కోసం జరుగుతున్నటువంటి ఈ భారీ ర్యాలీ, బహిరంగ సభలో జిల్లాలోని అన్ని రంగాల కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సిఐటియు అధ్యక్షులు వేల్పుల కుమారస్వామి, జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు, రైతు సంఘం రాష్ట్ర నాయకులు వై, యాకయ్య, మహిళా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ, మహేశ్వరి, ఐలు రాష్ట్ర కన్వీనర్ సిహెచ్, శైలజ, కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కల్లెపల్లి అశోక్, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎన్, బిక్షపతి, డి, కొమరయ్య , సహాయ కార్యదర్శులు జి, జ్యోతి,సిపెల్లి రవీందర్, పాల్గొన్నారు.

నవంబర్ 26 రాజ్యాంగ పరిరక్షణ దినోత్సవం

ఘనంగా వేడుకలు జరుపుకోవాలని పశ్య పద్మ



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 23 జనం సాక్షి:సోమవారం సిపిఐ జిల్లా కార్యాలయంలో జిల్లా కౌన్సిల్ సమావేశం కే.భూమయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశం ఉద్దేశించి సిపిఐ జాతీయ నాయకురాలు పశ్య.పద్మ మాట్లాడుతూ సిపిఐ జాతీయ సమితి పిలుపు మేరకు భారత రాజ్యాంగ పీఠికను సామూహికంగా పఠిస్తూ, బీజేపీ అనుసరిస్తున్న రాజ్యాంగ వ్యతిరేక విధానాలు మరియు ప్రజాస్వామ్య వ్యతిరేక చర్యలను ఎండగట్టాలని రాజ్యాంగాన్ని రక్షించాలని డిమాండ్ చేస్తూ అన్ని మండల కేంద్రాలలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాల వద్ద కార్యక్రమం నిర్వహించాలని రాజ్యాంగాన్ని రక్షించుకుందాం --- దేశాన్ని కాపాడుకుందాం అనే నినాదాలతో కార్యక్రమాన్ని నిర్వహించాలని అన్నారు.డిసెంబర్ 1న బద్లావ్ జరూరి హై (మార్పు అవసరం) జైల్ భరో సర్ పేరుతో ఓట్ల చోరీకి పాల్పడుతున్న కేంద్ర ప్రభుత్వం, ఓట్ల చోరీకి సహకరిస్తున్న కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ ను వెంటనే తొలగించాలని డిమాండ్ చేస్తూ,దేశంలో రోజురోజుకూ పెరిగిపోతున్న నిరుద్యోగం, ఆకాశాన్నంటుతున్న నిత్యావసర వస్తువుల ధరలు, దళితులు, మైనారిటీలు, ఆదివాసీలు మరియు మహిళలపై జరుగుతున్న దాడులకు నిరసనగా బద్లావ్ జరూరి హై మార్పు అవసరం కార్యక్రమంలో భాగంగా భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఆధ్వర్యంలో 20 26, డిసెంబర్ 3 న నిజామాబాద్ లో 'జైల్ భరో'కు పిలుపు ఇవ్వడం జరిగిందన్నారు. కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిర్వహిస్తూ జరిగే ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున కార్యకర్తలు,ప్రజలు పాల్గొని జయప్రదం చేయాల్సిందిగా కోరారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి పి.సుధాకర్, సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాజేశ్వర్, సిపిఐ జిల్లా నాయకులు వై.రాజిరెడ్డి,స్వరూప రాణి, బీ.రఘురాం, సాయిలు, ఆలీ ఇమ్రాన్, ఫిరోజ్, సక్కి సురేష్ తదితరులు పాల్గొన్నారు

బాలికలకు మార్షల్ ఆర్ట్స్‌లో ఆత్మరక్షణ శిక్షణ



ఇల్లంతకుంట, నవంబర్ 23 (జనంసాక్షి): ఇల్లంతకుంట మండలంలోని గాలిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం బాలికలకు మార్షల్ ఆర్ట్స్‌లో ఆత్మరక్షణ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. రాణి లక్ష్మీబాయి ఆత్మరక్షణ శిక్షణ కార్యక్రమంలో భాగంగా బాలికలకు కరాటే, మార్షల్ ఆర్ట్స్‌లో ప్రత్యేక శిక్షణ అందిస్తున్నారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మేకల పావని మాట్లాడుతూ బాలికలు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగడంతో పాటు ఆపద సమయాల్లో తమను తాము రక్షించుకునే నైపుణ్యాలను అలవర్చుకోవాలనే ఉద్దేశంతో ఈ శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కరాటే మాస్టర్ వీరేశం, పాఠశాల ఉపాధ్యాయబృందం పాల్గొన్నారు.

మహా పాదయాత్రకు బయలుదేరిన బీజేపీ శ్రేణులు



ఇల్లంతకుంట, నవంబర్ 24 (జనంసాక్షి): మండల కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో మహా పాదయాత్ర నిర్వహణలో భాగంగా సోమవారం వివిధ గ్రామాల నుంచి బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాదయాత్రకు బయలుదేరారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొంటూ మహా పాదయాత్రకు మద్దతుగా ముందుకు సాగారు.ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కథలాపూర్ గాండ్లకుంట భూమి పై ఎమ్మార్వోకి వినతి పత్రం



కథలాపూర్ నవంబర్ 23 (జనం సాక్షి)కథలాపూర్ మండలం పరిధిలోని గాండ్లకుంట సర్వే నెంబర్ 559 శికం భూమి నాలుగు ఎకరాల 11 గుంటల భూమి చుట్టుపక్కల వారు ఆక్రమించి కబ్జా చేయడం జరిగింది.ఈ కుంటాను గడ్డం రాజారెడ్డి (ఎర్రన్న) అనే వ్యక్తి రోజురోజుకు కూడుపుకుంటూ భూమిని కలుపుతున్నడు.ఇట్టి వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకొని మా యొక్క గాండ్లకుంట భూమిని కాపాడగలరని మాత్స్య పారిశ్రామిక సహకార సంఘం సభ్యులు కోరడం జరిగింది. గాండ్లకుంటను సర్వే చేసి నాలుగు ఎకరాల 11 గుంటలను హద్దులు పెట్టగలరని ఎమ్మార్వో కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది

వధువరులను ఆశీర్వదించిన ఎన్పిడిసిఎల్ ఎస్ఈ



రామగిరి జనం సాక్షి :రామగిరి మండలం రత్నాపూర్ గ్రామానికి చెందిన విద్యుత్ కాంట్రాక్టర్ గుండా రాధయ్య-లక్ష్మి దంపతుల చిన్న కుమారుడు సాయి ప్రసాద్-మేఘన లను సోమవారం పెద్దపల్లి ఎన్పిడిసిఎల్ ఎస్ఈ వట్ల కొండ గంగాధర్ ఆశీర్వదించారు. గత రెండు రోజుల క్రీతం సాయి ప్రసాద్-మేఘన లకు వివాహం జరిగింది. వారికీ బోకే అందించి వారి వైవాహిక జీవితం సుఖ సంతోషాలతో సాగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఏఓ తిరుపతి, టెక్నికల్ డిఈ బాలయ్య, రామగిరి ఏఈ కంకటి సంతోష్ రెడ్డి, ఎస్ఎల్ఏం మౌలానా, లైన్ ఇన్స్పెక్టర్ లు ఉడుత భూమయ్య, నవీన్, లైన్ ఇన్స్పెక్టర్ బంగారి శివకుమార్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



సిరికొండ నవంబర్ 23, (జనం సాక్షి): ప్రభుత్వ సంక్షేమమే ధ్యేయ మని అన్నారు సర్పంచ్ కళ్యాం నర్సయ్య 31 మంజూరు పత్రాలు పంపిణీ చేశారు. ప్రభుత్వం నిరుపేదలకు అండగా నిలుస్తుందని అన్నారు. రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి అండగా నిలబడి అభివృద్ధి చేస్తున్నారని అన్నారు .కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జితేందర్ సింగ్ ,శంకర్ నాయక్ రాజు తదితరులు ఉన్నారు.

ఎల్‌నినోను ఎదురొడ్డి

సుందిళ్లలో 1500 ఎకరాల్లో వరి సాగు

ధాన్యం రాశులతో కళకళలాడుతున్న కొనుగోలు కేంద్రం



మంథని, రామగిరి, నవంబర్ 22, (జనంసాక్షి) : ఎల్‌నినో ప్రభావంతో ఈ ఏడాది వర్షాలు లేక వరి సాగు ఒడిదుడుకుల మధ్యే సాగింది. ప్రస్తుతం రైతులు పంట కోతలు చేపడుతుండగా దిగుబడులు కూడా ఆశాజనకంగా రావడం లేదు. ఇలాంటి ప్రతికూల పరిస్థితుల్లో పెద్దపల్లి జిల్లా మంథని నియోజక వర్గం పరిధిలోని రామగిరి మండలం సుందిళ్ల గ్రామం మాత్రం ధాన్యం రాశులతో కళకళలాడుతోంది. సాగునీటికి సమీప గోదావరి దన్నుగా నిలవడంతో రైతులు దాదాపు 1,500 ఎకరాల్లో వరి సాగు చేపట్టారు. ఇటీవల అందరూ కోతలు చేపట్టి ధాన్యాన్ని తీసుకురావడంతో కొనుగోలు కేంద్రం ఇలా బంగారువర్ణంలోకి మారింది.

అంబేద్కర్ విగ్రహం సుందరీకరణ చేయాలని జాయింట్ కలెక్టర్‌కు వినతి పత్రం

ధర్మారం గ్రామ మాజీ సర్పంచ్ పాత సత్యం



జమ్మికుంట, నవంబర్ 23 (జనం సాక్షి):జమ్మికుంట పట్టణంలో గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని సుందరీకరణ చేస్తూ, విగ్రహ సమీపంలో రోడ్ల విస్తరణ కార్యక్రమాన్ని చేపట్టాలని పట్టణ పరిధిలోని ధర్మారం గ్రామానికి చెందిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఫిలాసఫీ అవార్డు గ్రహీత,మాజీ సర్పంచ్ పాత సత్యం సోమవారం కలెక్టర్ కార్యాలయంలో జాయింట్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే కు వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా పాత సత్యం మాట్లాడుతూ పట్టణంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహం సుందరీకరణ కోసం అన్ని రాజకీయ పార్టీల నాయకులు చొరవ తీసుకోవాలని విగ్రహం ప్రాంతం లో రోడ్ల విస్తరణ ఏర్పాట్లు చేయాలని తద్వారా ప్రయాణికులకు ట్రాఫి క్ సమస్య ఉండదని తన అభిప్రాయాన్ని వ్యక్తపరిచారు.

కామారెడ్డి ఆర్ అండ్ బీఈఈగాఎన్ అంజయ్య బాధ్యతల స్వీకరణ



కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 23 (జనం సాక్షి)కామారెడ్డి రోడ్లు, భవనాల శాఖ (ఆర్ అండ్ బీ) డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఈఈ) గా ఎన్. అంజయ్య సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇంతకుముందు ఇదే డివిజన్‌లో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (టెక్నికల్)గా విధులు నిర్వహించిన ఆయన, పదోన్నతిపై ఈఈగా బాధ్యతలు చేపట్టారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

ఎల్‌నినో వంటి క్లిష్ట పరిస్థితుల్లోనూ విద్యుత్ సరఫరా చేసి పంటలకు సాగు నీరందించాం

మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్



మంథని, నవంబర్ 23 (జనంసాక్షి) :ఎల్‌నినో వంటి క్లిష్ట వాతావరణ పరిస్థితులు నెలకొన్నప్పటికీ ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ప్రత్యేక చొరవతో వరి పంటలకు అదనంగా 3 గంటలు విద్యుత్ సరఫరా చేసి రైతులకు సాగునీరు అందించామని మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ తెలిపారు. ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీనుబాబు ఆదేశాల మేరకు సోమవారం మంథని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో మండలంలోని ఆరెంద, మల్లారం, వెంకటాపూర్, సర్నేపల్లి, నాగే పల్లి, అడవిసోమనపల్లి, ఖాన్‌సాయిపేట, సూరయ్యపల్లి గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సర్పంచులు జాడి రామస్వామి, పొట్ల లక్ష్మి (శ్రీకాంత్), తోటపల్లి పోచయ్య, గుమ్మడి సమ్మయ్య, గట్టు దామోదర్, మెరుగు సురేష్, ఆర్ల నాగరాజు ప్రారంభించగా, కాకర్లపల్లి కొనుగోలు కేంద్రాన్ని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ ప్రారంభించారు.ఈ సందర్భంగా సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ మాట్లాడుతూ.. ప్రస్తుతం వరి ధాన్యానికి మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉందని తెలిపారు. రైతులు తొందరపడి స్థానికేతర వ్యాపారులకు ధాన్యం విక్రయించి మోసపోవద్దని సూచించారు. నమ్మకమైన వ్యాపారులకు, మద్దతు ధర కంటే ఎక్కువ ధర వెంటనే చెల్లిస్తే వారికి విక్రయించవచ్చని, లేనిపక్షంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి మద్దతు ధరతో పాటు క్వింటాలుకు రూ.500 బోనస్ పొందాలని సూచించారు. మాజీ ఏఎంసి చైర్మన్ ఆకుల కిరణ్, మాజీ వైస్ ఎంపీపీ కొమ్మిడి స్వరూప్‌లు మాట్లాడుతూ రైతుల సౌకర్యార్థం అందుబాటులో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అధిక ధర ఆశ చూపి ధాన్యం కొనుగోలు చేసిన అనంతరం డబ్బులు చెల్లించకుండా పరారయ్యే వ్యాపారుల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమాల్లో సంఘ డైరెక్టర్లు ఆకుల రాజబాపు, పెద్దిరాజు ప్రభాకర్, సిరిమూర్తి ఓదెలు, సర్పంచ్ కనవేన కొమురయ్య, మాజీ ఏఎంసి చైర్మన్ అజీం ఖాన్, సంఘ కార్యదర్శి బొద్దుల సమ్మయ్య, వ్యవసాయ అధికారి నవ్య, ఏఈఓ ప్రత్యూష, కాంగ్రెస్ సోషల్ మీడియా రాష్ట్ర ఇంచార్జి అరెల్లి కిరణ్ గౌడ్, నాయకులు దొరగోర్ల స్వప్న-ప్రవీణ్, కీర్తి సాయి, రెండ్ల కృష్ణ మూర్తి, ఎలిగేటి నరేష్, అరెల్లి సుచిత-వరుణ్, తాటి తిరుపతి, ఆకుల ప్రత్యూష-సాయి కుమార్, జనగామ సడువలి, అక్కపాక సంపత్, తాళ్ళ సత్యనారాయణ, బిబ్బర కిషన్, గూడ రాజిరెడ్డి, చాట్లపల్లి హరీష్, మానేం మనోజ్, విస్సన్న, సత్యనారాయణ, లచ్చన్న, గడిపల్లి గట్టయ్య, రాజేందర్, ఆకుల శ్రీనివాస్, కనవేన ఓదెలు, రెండ్ల సందీప్, గడ్డం మల్లయ్య, గుమ్మడి రాజయ్య, ఎల్లవేన సమ్మయ్య, కొప్పుల చంద్రయ్య, కొటారి బాపు, ఆకుదారి అనిల్, కొటారి రాజు, కుడుదుల మహాదేవ్, సత్యనారాయణ, వెంకటేష్, మంథని రాములు, ఆకుల సందీప్, ఆర్ల వెంకన్న, కోరవేన కృష్ణ వంశీ, రేపాక శ్రీనివాస్, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, హమాలి సంఘం నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

మల్లెపల్లిలో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం నమోదు ప్రారంభం

ప్రతి కుటుంబానికి బీమా భద్రత కల్పించడమే లక్ష్యం: సర్పంచ్ లక్కాకుల సత్యనారాయణ



మంథని, నవంబర్ 23, (జనంసాక్షి) : నిరుపేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక భద్రత కల్పించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం నమోదు ప్రక్రియ మల్లెపల్లి గ్రామంలో ప్రారంభమైంది. సోమవారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ లక్కాకుల సత్యనారాయణ ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. కుటుంబానికి జీవనాధారంగా నిలిచే సంపాదించే సభ్యుడికి జీవిత బీమా రక్షణ కల్పించడం ద్వారా ఆ కుటుంబానికి ఆర్థిక భరోసా అందించడమే ఈ పథకం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. పథకం కింద అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల జీవిత బీమా సౌకర్యం కల్పించనున్నట్లు వివరించారు. కుటుంబంలో సంపాదించే సభ్యుడి వయస్సు 18 నుంచి 59 సంవత్సరాల మధ్య ఉండాలని, 1967 నవంబర్ 19 నుంచి 2008 నవంబర్ 18 మధ్య జన్మించిన వారు ఈ పథకానికి అర్హులని పేర్కొన్నారు. వయస్సు నిర్ధారణకు ఆధార్ కార్డులో నమోదైన పుట్టిన తేదీనే ప్రామాణికంగా తీసుకుంటారని తెలిపారు. పథకంలో నమోదు చేసుకునే సమయంలో బీమా పొందే వ్యక్తి ఆధార్ కార్డు జిరాక్స్ ప్రతితోపాటు కుటుంబ సభ్యులందరి ఆధార్ నంబర్లు, ఆహార భద్రత కార్డు లేదా రేషన్ కార్డు (ఉంటే), మొబైల్ నంబర్, నామినీకి సంబంధించిన వివరాలను సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. నామినీ వివరాలను నమోదు చేసేటప్పుడు ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా జాగ్రత్త వహించాలని కోరారు.గ్రామంలోని ప్రతి కుటుంబానికి ఈ పథకంపై అవగాహన కల్పించేందుకు వార్డు సభ్యులు చొరవ చూపాలని సర్పంచ్ సూచించారు. పథకం లక్ష్యం, అర్హతలు, నమోదు విధానం, అవసరమైన పత్రాల వివరాలను ప్రజలకు తెలియజేయాలని కోరారు. అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి అర్హులైన ప్రతి కుటుంబం ఈ పథకంలో నమోదు చేసుకునేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ పాలకవర్గ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, పంచాయతీ కార్యదర్శి, గ్రామస్థులు పాల్గొన్నారు.

కరీంనగర్ మహా పాదయాత్రకు గన్నేరువరం నుంచి భారీగా తరలిన బీజేపీ శ్రేణులు



గన్నేరువరం, నవంబర్ 23 (జనంసాక్షి):భారత ప్రజాస్వామ్యంపై కాంగ్రెస్, ఇండి కూటమి కుట్రలకు వ్యతిరేకంగా, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించడమే ధ్యేయంగా కరీంనగర్ గడ్డపై బీజేపీ నిర్వహిస్తున్న మహా పాదయాత్రలో బీజేపీ జాతీయ అధ్యక్షులు శ్రీ నితిన్ నబీన్ తో కలిసి పాల్గొందాం... అరాచకవాదాన్ని అంతం చేద్దాం!కరీంనగర్‌లో సోమవారం నిర్వహించిన మహా పాదయాత్ర సందర్భంగా బీజేపీ జాతీయ అధ్యక్షులు శ్రీ నితిన్ నబీన్ పాల్గొన్న సభకు హాజరయ్యేందుకు గన్నేరువరం మండలం నుంచి బీజేపీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలివెళ్లారు. బీజేపీ గన్నేరువరం మండల శాఖ ఆధ్వర్యంలో, మండల అధ్యక్షులు తిప్పర్తి నికేష్ నాయకత్వంలో గుండ్లపల్లి స్టేజి వద్ద బీజేపీ జెండా ఆవిష్కరించి సభకు బయలుదేరారు. మండలంలోని వివిధ గ్రామాల నుంచి బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున కరీంనగర్‌కు బయలుదేరి వెళ్లారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షులు తిప్పర్తి నికేష్ మాట్లాడుతూ..భారత ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవడానికి, కాంగ్రెస్, ఇండి కూటమి చేస్తున్న కుట్రలను ప్రజల ముందు ఎండగట్టడానికి కరీంనగర్ గడ్డపై జరుగుతున్న ఈ మహా పాదయాత్ర చరిత్రలో నిలిచిపోతుందన్నారు. బీజేపీ జాతీయ అధ్యక్షులు శ్రీ నితిన్ నబీన్ నాయకత్వంలో జరుగుతున్న ఈ పాదయాత్రకు గన్నేరువరం మండలం నుంచి ప్రతి గ్రామం నుంచి, ప్రతి బూత్ నుంచి కార్యకర్తలు స్వచ్ఛందంగా తరలివచ్చారని తెలిపారు. ఇది మా మండల బీజేపీ శ్రేణుల ఐక్యతకు, బలానికి నిదర్శనమన్నారు. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించడమే మా ధ్యేయమని, అరాచకవాదాన్ని అంతం చేసే వరకు బీజేపీ కార్యకర్తగా పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. గన్నేరువరం మండలంలో బీజేపీని మరింత బలోపేతం చేసి, ప్రతి ఇంటికి బీజేపీ సిద్ధాంతాలను తీసుకెళ్తామని అన్నారు. కరీంనగర్ మహా పాదయాత్రను విజయవంతం చేయడానికి కలిసికట్టుగా తరలివెళ్లిన ప్రతి నాయకుడికి, కార్యకర్తకు, అభిమానికి మండల అధ్యక్షులు తిప్పర్తి నికేష్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర మాజీ కౌన్సిల్ మెంబర్ విలాసాగరం రామచంద్రం, మండల ప్రధాన కార్యదర్శి పుల్లెల రాము, బీజేపీ మండల సీనియర్ నాయకులు ఏలేటి చంద్రారెడ్డి, బండి తిరుపతి, పుల్లెల జగన్, మునిగంటి లింగయ్య, బుర్ర మల్లేశం గౌడ్, కాంతాల శ్రీనివాస్ రెడ్డి, మండల నాయకులు, బూత్ అధ్యక్షులు, వివిధ మోర్చాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

టిఎస్.జి.హెచ్.యం.ఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా రాజగంగారెడ్డి ఎన్నిక

ఘనంగా సన్మానించిన మండల పి.ఆర్.టి.యు కమిటీ, ప్రధానోపాధ్యాయులు



భిక్కనూరు నవంబర్ 23 (జనంసాక్షి):
తెలంగాణ రాష్ట్ర గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సంఘంలో ఆదివారం నిర్వహించిన ఎన్నికల్లో పోటీ చేసివారి భారీ మెజార్టీ తో రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా భిక్కనూరు పీఎం శ్రీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు మండల విద్యాధికారి రేకులపల్లి రాజాగంగారెడ్డి ఎన్నికయ్యారు. ఆయన విజయం సాధించడంతో భిక్కనూరు మండల ఉపాధ్యాయ వర్గాల్లో హర్షతిరేకాలు వ్యక్తమయ్యాయి. ఈ సందర్భంగా పి.ఆర్.టి.యు మండల అధ్యక్షుడు అనిల్ కుమార్, ప్రధాన కార్యదర్శి శ్రీపాల్ రెడ్డి, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు కలసి రాజగంగారెడ్డిని ఘనంగా శాలువాలతో సత్కరించి సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పి.ఆర్.టి.యు మండల అధ్యక్షులు అనిల్ కుమార్ ప్రధాన కార్యదర్శి శ్రీపాల్ రెడ్డి, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ రాష్ట్ర కార్యదర్శిగా రాజ గంగారెడ్డి ఎన్నిక కావడం భిక్కనూరు మండలానికి గర్వ కారణమని పేర్కొన్నారు. రాష్ట్రంలోని జిల్లాలో ప్రధానోపాధ్యాయులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను, పరిష్కారానికి సంఘం తరపున చొరవ చూపుతూ వాటిని గుర్తించి పరిష్కరించేం దుకు రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. అదేవిధంగా ప్రధానోపాధ్యాయుడిగా, మండల విద్యాధికారిగా బాధ్యతలు నిర్వహిస్తూ విద్యా ప్రమాణాల పెంపునకు పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేస్తూ, విద్యబోధన విద్యార్థుల వసతులను పరిశీలించడంతో పాటు ఉపాధ్యాయులకు అవసరమైన సూచనలు చేస్తూ ప్రభుత్వ విద్యారంగంపై నిరంతరం కృషి చేస్తూ మౌలిక వసతులు కల్పనకు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. సన్మాన గ్రహీత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజగంగారెడ్డి మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించి కృషిచేసిన ప్రతి ప్రధానో పాధ్యాయుడికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రస్థాయిలో బాధ్యతలు చేపట్టడం ఎన్నికలతో మూడోసారి కావడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. అదేవిధంగా ప్రతి ఉపాధ్యాయుడు అంకితభావంతో పనిచేస్తూ విద్యార్థులకు నాణ్యమైన విద్యబోధన అందిస్తూ ప్రభుత్వ పాఠశాలలకు మంచి గుర్తింపు తీసుకురావడానికి సమిష్టిగా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షులు నాగ భూషణం, ఉపాధ్యక్షులు నరసింహారెడ్డి, ఎస్సీ ఎస్టీ యూనియన్ అధ్యక్షులు ప్రేమ్ కుమార్, శంకర్ రెడ్డి, సుభాన్ రెడ్డి,రఘు, భవాని, ఉపాధ్యాయులు తమ్మలి రాజు, రమణ, రమేష్, ఉపాధ్యాయ బృందం సిబ్బంది పాల్గొన్నారు.



పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన ఎల్లారెడ్డి డిఎస్పి శ్రీనివాస్ రావు



లింగంపేట్ నవంబర్ 23(జనం సాక్షి)
లింగంపేట పోలీస్ స్టేషన్ను సోమవారం డిఎస్పీ శ్రీనివాసరావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టేషన్లోని సిబ్బంది పనితీరు ను అడిగి తెలుసుకున్నారు. కేసుల వివరాలు పురోగతి సిబ్బంది పనితీరు తో పాటుపలు రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసులు సకాలంలో పరిష్కరించాలని ప్రజలకు జవాబుదారీగా పని చేయాలన్నారు. రాత్రివేళ పెట్రోలింగ్ పకడ్బందీగా చేయాలని పోలీసులు ప్రజలతో మమేకం కావాలన్నారు నేరాల పురోగతిని సాధించాలన్నారు. ఎస్ఐ పనితీరును అభినందించారు.అనంతరం ఎస్సై దీపక్ కుమార్,మరియు ఎల్లారెడ్డి సిఐ రాజిరెడ్డి డిఎస్పి కి మొక్కలను అందజేశారు.



అటవీ శాఖ స్థలాల ఆక్రమణలకు

పాల్పడితే చర్యలు తప్పవు

అటవీ కార్యాలయ భవనం, ఖాళీ స్థలాన్ని పరిశీలించిన ఎఫ్‌డీఓ సునీత, ఎఫ్ఆర్ఓ హబీబ్

నిజాంసాగర్ నవంబర్ 23 (జనంసాక్షి):
నిజాంసాగర్ మండల కేంద్రంలోని అటవీ శాఖ కార్యాలయ భవనం చుట్టూ ఉన్న ఖాళీ స్థలం ఆక్రమణలకు గురవుతున్నట్లు సమాచారం అందడంతో సోమవారం సాయంత్రం ఎఫ్‌డీఓ సునీత, ఎఫ్ఆర్ఓ హబీబ్ స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా సమీప కాలనీవాసులతో మాట్లాడి అటవీ శాఖకు చెందిన స్థలాన్ని ఎవరైనా ఆక్రమించేందుకు ప్రయత్నిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యాలయ భవనంతో పాటు దాని చుట్టూ ఉన్న ఖాళీ స్థలానికి కొలతలు తీసి, హద్దులు గుర్తించి ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని సంబంధిత సిబ్బందిని ఆదేశించారు. అటవీ శాఖ భూముల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ పరిశీలనలో అధికారులు శంకరప్ప, బీట్ ఆఫీసర్ స్వరూప తదితరులు పాల్గొన్నారు.

రాజుపేటలో విద్యుత్ సమస్యలకు పరిష్కారం..



గంభీరావుపేట నవంబర్ 23 జనంసాక్షి
రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం రాజుపేట గ్రామంలో దీర్ఘకాలంగా నెలకొన్న విద్యుత్ సమస్యల పరిష్కారానికి అధికారులు చర్యలు చేపట్టారు.పాత ఏబీ కేబుల్ స్థానంలో కొత్త కేబుల్ ఏర్పాటు చేయడంతో పాటు 25 కేవీఏ డీటీఆర్ ట్రాన్స్‌ఫార్మర్‌ను మార్చేందుకు సహకరించిన ఏఈ ఆనంద్ కుమార్ గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామానికి విచ్చేసిన ఎస్ఈని సర్పంచ్ శిరీష నరేష్ ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సత్కరించారు.

ఈ కార్యక్రమంలో డీఈ, ఏడీఈ, ఏఈ, లైన్‌మెన్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, రైతులు, యువకులు పాల్గొన్నారు. విద్యుత్ సమస్యల పరిష్కారానికి సహకరించిన అధికారులకు గ్రామ ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



తెలంగాణ ఇంగ్లీష్ ఒలంపియాడ్

జిల్లా స్థాయి పోటీలకు విద్యార్థుల ఎంపిక

మండల స్థాయిలో ప్రతిభ చాటిన విద్యార్థులు.. అభినందించిన ఎంఈఓ హరికృష్ణ

ఎండపల్లి, జగిత్యాల జిల్లా జనంసాక్షి :
ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ తెలంగాణ ఆధ్వర్యంలో జెడ్పీహెచ్ఎస్ ఎండపల్లిలో తెలంగాణ ఇంగ్లీష్ ఒలంపియాడ్ వ్యాసరచన, ఉపన్యాస పోటీలను మండల స్థాయిలో నిర్వహించారు. ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచిన పలువురు విద్యార్థులు జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారు.జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి జ్ఞానేశ్వర్, సాయి, సూరజ్, అశ్వంత్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గుడిసెలపేట నుంచి సంజన, సాకేత్, వర్షిత, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పాతగూడెం నుంచి మల్లికార్జున్, రిషిత్ జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైనట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి సముద్రాల హరికృష్ణ మాట్లాడుతూ విద్యార్థులను పోటీలకు సిద్ధం చేసి వారి విజయానికి కృషి చేసిన ఉపాధ్యాయులను అభినందించారు. జిల్లా స్థాయి పోటీల్లో కూడా విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచేలా వారిని సిద్ధం చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి సముద్రాల హరికృష్ణ, ఉపాధ్యాయులు అంజనాదేవి, కిషోర్, ప్రసన్న, దీపిక తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మల్యాల మేజర్ గ్రామపంచాయతీ సెక్రెటరీ అవినీతి చేశాడంటూ

ప్రజావాణిలో మాజీ ఎంపీటీసీ ఫిర్యాదు

గుర్తింపు పొందిన కాంట్రాక్టర్ల ప్రభుత్వ ఉద్యోగుల ?



మల్యాల నవంబర్ 23 (జనంసాక్షి)
మల్యాల మేజర్ గ్రామపంచాయతీ సెక్రెటరీ అవినీతి చేశాడంటూ మాజీ ఎంపీటీసీ రమేష్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజావాణిలో ఫిర్యాదు చేశాడు. మల్యాల మేజర్ గ్రామ పంచాయతీ బ్యాంకు ఖాతా నుండి నేరుగా ఒప్పంద ఉద్యోగికి మరియు సహాయ ఉద్యోగులకు నేరుగా చెక్కులు బదిలీ చేసిన అధికారుల పై చట్టరీత్య చర్య తీసుకోవాలని, చెక్కులను రికవరీ చేసి ప్రజాధనాన్ని వృధా కాకుండా చూడాలని,ఆడిటింగ్ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని,చెక్కులు పొందిన లబ్ధిదారులు ప్రభుత్వ నుండి గుర్తింపు పొందిన కాంట్రాక్టర్ల ప్రభుత్వ ఉద్యోగుల విచారణ జరిపి తగు చర్యలు తీసుకోకుంటే జిల్లా కలెక్టర్ మరియు డిపిఓ దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారమయ్యే వరకు పోరాటం చేస్తానని ఫిర్యాదులో పేర్కొన్నాడు.

పెగడాపల్లిలోఇందిరమ్మ కుటుంబ బీమా దరఖాస్తుల స్వీకరణ



బోధన్, నవంబర్ 23 (జనంసాక్షి) :
ఇందిరమ్మ కుటుంబ బీమా దరఖాస్తులను గ్రామంలోని అర్హులైన కుటుంబ సభ్యులందరూ గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని సంప్రదించి, అవసరమైన వివరాలు అందించి దరఖాస్తు చేసుకోవాలని సర్పంచ్ మద్ది రచన సుదర్శన్ సోమవారం కోరారు. ఈ అవకాశాన్ని గ్రామ ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని మనవి. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ షబ్బీర్, పెంటాకలాన్ సహకార సంఘం చైర్మన్ సార్గం రాధిక పోతరెడ్డి, బోధన్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కృష్ణారెడ్డి, మంద నాగరాజు, సాయిలు, గ్రామ పంచయతీ కార్యదర్శి, గ్రామస్తులు పాల్గొన్నారు.

విద్యార్థులను మోసం చేస్తున్న సిఎస్ఐటిఏ

డాక్టర్ షణ్ముగం మహాలింగం

ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ క్రిస్టియన్ మెడికల్ కాలేజ్ అండ్ హాస్పిటల్ డిచ్పల్లి

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 23 జనంసాక్షి:

విద్యార్థులకు మెడికల్ కాలేజీలో సీట్లు ఉన్నాయని చెబుతూ 500 పడకల ఆసుపత్రి అనుమతి పొందడంలో అక్రమ అవినీతికి తెరతీసిన సి ఎస్ ఐ టి ఏ మెడక్ దయాసిస్ లో కార్యదర్శి బి విమల్ సుకుమార్ ఆఫీస్ బేరాలు క్రిస్టియన్ మెడికల్ కాలేజ్ క్యాంపస్లో మోసాలు చేస్తున్నారని ఆర్థిక వంచన వ్యాపార ఫోర్జరీ నమ్మకద్రోహం హత్యాయత్నం మత ఘర్షణలు మొదలైన వాటిలో చురుకుగా పాల్గొంటున్నారని ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ షణ్ముగం మహా లింగం అన్నారు. సోమవారం ఆయన జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ముందుగా ఆయన మాట్లాడుతూ 2026 27 అడ్మిషన్ నోటిఫికేషన్ అనుమతి పొందడంలో బహిరంగంగానే మోసం చేశారని 2025 26 లో కొత్త వైద్య మరియు పారామెడికల్ కోర్సులను ప్రారంభించడానికి నూతన అనుమతి కోరుతూ నూతన యాజమాన్యం అవసరమైన పాత్రలు డిపిఆర్ తో కూడిన దరఖాస్తును కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలకు హై పవర్ కమిటీ డీఎంఈ , కాళోజీ రాష్ట్ర ఆరోగ్య విశ్వవిద్యా లయానికి విజయ వంతంగా సమర్పించారని అయినప్పటికీ బి విమల్ సుకుమార్ కర్రి దయానంద్ వంటి అవినీతి పరులైన సిఎస్ఐటిఏ అధికారులు సిఎంసి నూతన యాజమాన్యం సమర్పించిన పత్రాలను తారుమారు చేసిఅక్రమ పద్ధతుల ద్వారాసంబంధిత శాఖ నుండి తాత్కాలిక అనుమతి పొందారని ఈ విషయంలో మెడక్ దయాసిస్ చేసిన నయా కుంభకోణాన్ని



బహిర్గతం చేస్తూ నూతన యాజమాన్యం ఇప్పటికే ముఖ్యమంత్రి కి లేక ఇమెయిల్ పంపించడం జరిగిందని అదేవిధంగా ఆరోగ్యశాఖ మంత్రి ఆరోగ్య శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ కూడా అందించడం జరిగిందని ఆయన తెలిపారు నమ్మకద్రోహం చేసినటువంటి సి.ఎస్.ఐ.టి.ఏ మెడక్ దయాసిస్ లోని ఆఫీస్ బేరర్లపై గతంలోని ఎఫ్ఐఆర్ నమోదు చేయడం జరిగిందని అయినప్పటికీ విద్యార్థుల జీవితాలతో ఆడుకోవడం సరైనది కాదని అనుమతులు ఇంకా రాలేదని విద్యార్థులు నమ్మి అడ్మిషన్లు తీసుకోవద్దని ఆయన కోరారు.

కన్నుల పండుగగా సత్యనారాయణ వ్రతం

భక్తులతో కిటకిటలాడిన ఆలయ ప్రాంగణం..

ఆలయంలో సంతరించుకున్న ఆధ్యాత్మిక శోభ..



పెద్ద కొడప్గల్ నవంబర్ 23 (జనంసాక్షి):

వైకుంఠ చతుర్దశి పురస్కరించుకొని స్థానిక శ్రీ పాపహరేశ్వర ఆలయంలో సోమవారం సామూహిక సత్యనారాయణ వ్రతం అత్యంత వైభవంగా, కన్నుల పండుగగా జరిగింది. ఈ పవిత్ర కార్యక్రమాన్ని పురస్కరించుకుని తెల్లవారుజాము నుంచే ఆలయానికి భక్తులు పోటెత్తడం తో ఆలయ ప్రాంగణమంతా భక్తజన సంద్రంగా మారింది. సుమారు 150 దంపతులు అత్యంత భక్తిశ్రద్ధలతో స్వామివారి వ్రతాన్ని ఆచరించారు. వ్రతం అనంతరం భక్తులందరికీ పురోహితులు శ్రీపాదరావు జోషి, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో తీర్థప్రసాదాలు, అన్నదానం పంపిణీ చేశారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ పురోహితులు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.



ప్రజావాణిలో 3 ఫిర్యాదులు

బాధితుని వద్దకెళ్ల అర్జీని స్వీకరించిన ఎంపీడీవో

మల్యాల నవంబర్ 23 (జనంసాక్షి)

మల్యాల మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో 3 ఫిర్యాదులు వచ్చాయి అని ఎంపీడీవో స్వాతి తెలిపారు.

అర్జీదారుని వద్దకు ఎంపీడీవో

మానాలకు గ్రామానికి చెందిన శివరాత్రి రెడ్డి రోడ్డు ప్రమాదంలో వైకల్యం ఏర్పడడంతో పింఛన్ ఇప్పించాలని ప్రజావాణిలో ఫిర్యాదు ఇవ్వడానికి రాగా అతని పరిస్థితిని గమనించిన ఎంపీడీవో స్వాతి బాధితుడు వద్దకు వెళ్లి సమస్యను తెలుసుకుని ఫిర్యాదు స్వీకరించారు.

కార్తీక మాసంలో కృష్ణవేణి పాఠశాలలో ప్రత్యేక కార్యక్రమం

రుద్రంగి నవంబర్ 23 (జనంసాక్షి)

రుద్రంగి మండల కేంద్రంలోని కృష్ణవేణి పాఠశాలలో సోమవారం కార్తీక మాసాన్ని పురస్కరించుకుని ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాలలో ఉపాధ్యాయులు తులసి చెట్టుకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్తీక మాసం ఎంతో పుణ్యప్రదమైన మాసమని, ఈ మాసంలో భక్తి, సేవ, మంచి అలవాట్లకు ఎంతో ప్రాధాన్యం ఉంటుందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు హరినాథ్ రాజ్ విద్యార్థులకు వివరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం కరస్పాండెంట్ ఎలిగేటి నరేష్, తీపి రెడ్డి వెంకట్ రెడ్డి, ఎర్రం గంగ నరసయ్య, పడాల సురేష్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. విద్యార్థులకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని వారు తెలిపారు.





బస్వాపూర్ గ్రామంలో పందులతో దుర్వాసన అనారోగ్యం ప్రజావాణిలో ఫిర్యాదు

భిక్కనూరు నవంబర్ 23 (జనంసాక్షి):

భిక్కనూరు మండలంలోని బస్వాపూర్ గ్రామంలో 7వ వార్డలో పందుల పెంపకం కోసం షెడ్డువేసి వాటిని పెంచుతూ ప్రజలు నివాస ప్రాంతంలో ఏర్పాటు చేయడంతో ఆరోగ్య సమస్యలు వస్తున్నాయని. మండల కేంద్రంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. బస్వాపూర్ గ్రామ ప్రజలు ఎల్ఐసి యాదవ రెడ్డి, నవీన్ రెడ్డి కాలనీలో గత సంవత్సర కాలంగా పందుల బెడదతో కాలనీలో వాటి సంచారం అధికంగా ఉండడంతో వాటి పెంపకం దారులు వాటికి ఆహారంగా వివిధ హోటళ్ల నుండి మార్కెట్ నుండి వాటికి కావలసిన ఆహారాన్ని తీసుకురావడంతో పందులు వాటిని తిని కాలనీలో నివాస ప్రాంతంలో విసర్జిస్తూ దుర్గంధంతో కుళ్లిపోయిన ఆహార పదార్థాలతో దుర్వాసన రావడంతో కాలనీవాసులు నాన అవస్థలు పడుతు ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నారు అని. ఈసమస్యపై పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకువచ్చినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం లేదని తెలుపుతూ ప్రజావాణిలో ఎంపీఓ రాజ్ కిరణ్ రెడ్డికి గ్రామ కాలనీవాసులు ఫిర్యాదు చేస్తూ చాలాసార్లు అధికారుల దృష్టికి తీసుకొచ్చినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదని వాపోయారు.అనంతరం ఎంపీఓ ఫిర్యాదు స్వీకరించి సమస్య పరిష్కరిస్తామని తెలిపారు. అనంతరం కాలనీవాసులు మాట్లాడుతూ సమస్య పరిష్కారం కానీ ఎడల జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్ళుతామని స్పష్టం చేశారు.

ఫిర్యాదుదారుల సమస్యలు సత్వరమే పరిష్కరించాలి

పోలీస్ కమిషనర్ సాయి చైతన్య

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 23 జనంసాక్షి:



ఫిర్యాదు దారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాలిందిగా నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య తెలిపారు. సోమవారం నిర్వహించిన పోలీస్ ప్రజావాణి కార్యక్రమంలో సంబందిత అధికారులకు పలు సూచనలు చేశారు.సోమవారం నాడు ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదు దారుల నుండి అర్జీలను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత పోలీస్ స్టేషన్ ల యొక్క ఎస్.ఐ మరియు సి.ఐ లకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య స్థితిని మరియు పరిష్కారానికి సూచనలు చేయడం జరిగింది. ఆయన మాట్లాడుతూ ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి, పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకుంటూ, వారి వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకునేలా,పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా, శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని గౌరవనీయులు నిజామాబాద్ పోలీస్ కమిషనర్ శ్రీ పి. సాయి చైతన్య, ఐ.పి.యస్., తెలియజేశారు. ప్రజా సమస్యలు పై ఫిర్యాదులు నేరుగా స్వీకరిస్తూ ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా సమస్యలు పరిష్కరిస్తున్నాము అని తెలియజేశారు. వివిధ ఫిర్యాదు లకు సంబందించిన 33 ఫిర్యాదు లను స్వీకరించారు.

క్రీడా పోటీల్లో కృషి హైస్కూల్ విజయభేరి

ఓవరాల్ ఛాంపియన్‌గా ఘన విజయం

వివిధ విభాగాల్లో ప్రథమ, ద్వితీయ స్థానాలు..

మొత్తం 9 షీల్డులు కైవసం

భీంగల్ నవంబర్ 23 జనంసాక్షి:

భీమ్‌గల్‌లో నిర్వహించిన 70వ మండల స్థాయి అంతర్ పాఠశాలల క్రీడా పోటీల్లో కృషి హైస్కూల్ విద్యార్థులు సత్తాచాటి ఓవరాల్ ఛాంపియన్‌గా నిలిచారు. వివిధ క్రీడా విభాగాల్లో అద్భుత ప్రతిభ కనబరిచి మొత్తం 9 షీల్డులను కైవసం చేసుకున్నారు.బాలుర జూనియర్, సబ్‌జూనియర్ వాలీబాల్ విభాగాల్లో ప్రథమ స్థానాలు సాధించగా, బాలికల జూనియర్, సబ్‌జూనియర్ వాలీబాల్ లోనూ ప్రథమ స్థానాలు దక్కించుకున్నారు. బాలికల జూనియర్, సబ్‌జూనియర్ కబడ్డీ, సబ్‌జూనియర్ ఖోఖో విభాగాల్లో ద్వితీయ స్థానాలు సాధించారు. అదేవిధంగా మార్చ్‌పాస్ట్‌లో ప్రథమ స్థానం కైవసం చేసుకున్నారు.వివిధ విభాగాల్లో సాధించిన విజయాలతో పాటు ఓవరాల్ ఛాంపియన్‌షిప్‌ను సొంతం చేసుకుని కృషి హైస్కూల్ తమ క్రీడా ప్రతిభను చాటుకుంది. విద్యార్థుల విజయంపై పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తూ విజేతలను అభినందించారు.



బస్వాపూర్ గ్రామంలో పందులతో

దుర్వాసన అనారోగ్యం ప్రజావాణిలో ఫిర్యాదు

భిక్కనూరు నవంబర్ 23 (జనంసాక్షి):
భిక్కనూరు మండలంలోని బస్వాపూర్ గ్రామంలో 7వ వార్డలో పందుల పెంపకం కోసం షెడ్డువేసి వాటిని పెంచుతూ ప్రజలు నివాస ప్రాంతంలో ఏర్పాటు చేయడంతో ఆరోగ్య సమస్యలు వస్తున్నాయని. మండల కేంద్రంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. బస్వాపూర్ గ్రామ ప్రజలు ఎల్ఐసి యాదవ రెడ్డి, నవీన్ రెడ్డి కాలనీలో గత సంవత్సర కాలంగా పందుల బెడదతో కాలనీలో వాటి సంచారం అధికంగా ఉండడంతో వాటి పెంపకం దారులు వాటికి ఆహారంగా వివిధ హోటళ్ల నుండి మార్కెట్ నుండి వాటికి కావలసిన ఆహారాన్ని తీసుకురావడంతో పందులు వాటిని తిని కాలనీలో నివాస ప్రాంతంలో విసర్జిస్తూ దుర్గంధంతో కుళ్లిపోయిన ఆహార పదార్థాలతో దుర్వాసన రావడంతో కాలనీవాసులు నాన అవస్థలు పడుతున్నారు. ఈసమస్యపై పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకువచ్చినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం లేదని తెలుపుతూ ప్రజావాణిలో ఎంపీఓ రాజ్ కిరణ్ రెడ్డికి గ్రామ కాలనీవాసులు ఫిర్యాదు చేస్తూ చాలాసార్లు అధికారుల దృష్టికి తీసుకొచ్చినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదని వాపోయారు.అనంతరం ఎంపీఓ ఫిర్యాదు స్వీకరించి సమస్య పరిష్కరిస్తామని తెలిపారు. అనంతరం


కాలనీవాసులు మాట్లాడుతూ సమస్య పరిష్కారం కానీ ఎడల జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్ళుతామని స్పష్టం చేశారు.



సేవా ప్రస్థానంలో ఆణిముత్యంగా నిలిచిన పోస్టుమెన్ అబ్దుల్ సత్తార్

జాతీయ పురస్కారం అందుకున్న సత్తార్‌కు ఘనంగా వీడ్కోలు

- ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసిన సేవలు
- వృత్తి ధర్మానికి నిలువెత్తు నిదర్శనం
- పదవీ విరమణ సందర్భంగా ఘన సన్మానం

ఇందల్వాయి, నవంబర్ 24 (జనంసాక్షి):
ప్రజలకు నిరంతరం సేవలందిస్తూ, తన వృత్తి ధర్మాన్ని నిబద్ధతతో నిర్వర్తించిన పోస్టుమెన్ అబ్దుల్ సత్తార్ సేవలు మరువలేనివని పలువురు కొనియాడారు. విధి నిర్వహణలో అంకితభావం, ప్రజలతో ఆప్యాయతతో మెలిగిన ఆయన అందరి మనసుల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారని ప్రశంసించారు.నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ హెడ్ పోస్టాఫీస్ పరిధిలోని ఇందల్వాయి సబ్ పోస్టాఫీస్‌కు అనుబంధంగా ఉన్న గన్నారం బ్రాంచ్ పోస్టాఫీస్‌లో విధులు నిర్వహించిన అబ్దుల్ సత్తార్ పదవీ విరమణ చేశారు. ఈ సందర్భంగా ఇందల్వాయి సబ్ పోస్టాఫీస్‌లో తోటి ఉద్యోగులు, సహచరులు, అభిమానులు, గన్నారం, ఇందల్వాయి గ్రామాల ప్రజలు ఘనంగా సన్మానించి ఆత్మీయ వీడ్కోలు పలికారు.తన విధి నిర్వహణలో చూపిన ప్రతిభకు గుర్తింపుగా 2017లో జాతీయ స్థాయి పురస్కారాన్ని అందుకోవడం విశేషం. ఢిల్లీలో నరేంద్ర సింగ్ సుమత్ చేతుల మీదుగా ఆయన ఈ అవార్డును స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన సేవలను గుర్తుచేసుకున్న


సహచరులు, గ్రామస్థులు అభినందనలు తెలిపారు. పోస్టుమెన్‌గా, బ్రాంచ్ పోస్టాఫీస్ అధికారిగా ఎన్నో ఏళ్లపాటు ప్రజలకు అందించిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. పదవీ విరమణ అనంతరం ఆయన ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో, కుటుంబ సభ్యులతో సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. అనంతరం అబ్దుల్ సత్తార్ తనను అభిమానంతో సన్మానించి వీడ్కోలు పలికిన గన్నారం, ఇందల్వాయి గ్రామస్థులకు, సబ్ పోస్టాఫీస్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.



అయ్యప్ప దయతోనే ఎమ్మెల్యేగా ఎన్నిక

అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ..

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 23 జనంసాక్షి:
ఇందూరు: అయ్యప్ప దయతోనే తాను ఎమ్మెల్యేగా గెలిచానని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ స్పష్టం చేశారు. నగరంలోని ఏడవ డివిజన్లో, మాకూరు మండలం మాదాపూర్ లో అయ్యప్ప పడిపూజ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ప్రతి సంవత్సరం ఇందూరులో అయ్యప్ప మాలాదారులు పెరుగుతున్నారన్నారు. యువత భక్తి మార్గం వైపు నడుస్తున్నారని పేర్కొన్నారు. 41 రోజుల మండల దీక్ష మనిషిలో ఆధ్యాత్మిక చింతన, క్రమశిక్షణ, సాత్విక ఆహారం వైపు నడిపిస్తాయని తెలిపారు. కార్యక్రమంలో ఏడవ డివిజన్ కార్పొరేటర్ శ్రావణ్ కుమార్, రాజేష్ స్వామి, అనిల్ స్వామి, రఘువీర్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

రథశాల ప్రాంతాన్ని సందర్శించిన సీఐ, ఎస్ఐ

ఎల్లారెడ్డిపేట, నవంబర్ 23, (జనంసాక్షి) :
లఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని రేపు కార్తీక పౌర్ణమి సందర్భంగా శ్రీ వేణుగోపాల స్వామి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో రథోత్సవం జరుగుతంది. ఈ సందర్భంగా సోమవారం సిఐ వెంకటేష్, ఎస్ఐ రమేష్‌గౌడ్‌తో కలిసి ఎల్ల అంగడి బజారు ప్రాంతాన్ని సందర్శించి సరపంచ్ ఎలగందుల నరసింహులుకు పలు సూచనలు చేశారు.



ఉత్తునూర్ ఎస్సీ కాలనీలో పారిశుద్ధ్యం అస్తవ్యస్తం!


ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పారిశుద్ధ్యంపై అధికారులు స్పందించాలంటే ప్రజలు అనారోగ్యం బారిన పడేవరకు వేచి చూడాలా? అని ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా గ్రామపంచాయతీ అధికారులు, సంబంధిత పారిశుద్ధ్య సిబ్బంది మేల్కొని ఎస్సీ కాలనీలో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని తొలగించి, డ్రైనేజీలను పూర్తిస్థాయిలో శుభ్రం చేయాలి. దోమల నివారణకు ఫాగింగ్, బ్లీచింగ్ పౌడర్ చల్లడం వంటి చర్యలు చేపట్టాలి. కేవలం హామీలతో సరిపెట్టకుండా క్షేత్రస్థాయిలో పనులు చేపట్టి కాలనీవాసులకు పరిశుభ్రమైన వాతావరణం కల్పించాలని ప్రజలు కోరుతున్నారు.



శ్రీ లక్ష్మీనరసింహ స్వామి కల్యాణ మహోత్సవంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

రుద్రంగి నవంబర్ 23 (జనంసాక్షి)
రుద్రంగి మండల కేంద్రంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా శ్రీ లక్ష్మీనరసింహ స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కల్యాణ మహోత్సవంలో ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్, చైర్మన్ సామ మోహన్ రెడ్డి స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు. భక్తులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచి గండి నారాయణ, వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షులు చేలుకల తిరుపతి, పలువురు నాయకులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. భక్తులతో ఆలయ ప్రాంగణం కిక్కిరిసిపోయింది.కార్తీక పౌర్ణమి రోజున స్వామివారి కల్యాణం చూడటం ఎంతో పుణ్యప్రదమని భక్తులు తెలిపారు. కల్యాణం అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు.

గాంధీభవన్‌లో ఏఐసీసీ ఇన్‌చార్జి బీఎం సందీప్‌తో సిరాజ్ హుస్సేన్ భేటీ

పార్టీ సంస్థాగత బలోపేతం, భవిష్యత్ కార్యాచరణపై చర్చ

కరీంనగర్ బ్యూరో, నవంబర్ 23 (జనంసాక్షి) :
తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీకి ఏఐసీసీ ఇన్‌చార్జిగా నియమితులైన బీఎం సందీప్ ని సోమవారం రోజు గాంధీభవన్‌లో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర అధికార ప్రతినిధి సిరాజ్ హుస్సేన్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన బాధ్యతలు స్వీకరించిన బీఎం సందీప్ కి పుష్పగుచ్ఛం అందజేసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ భేటీలో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ సంస్థాగత బలోపేతం, పార్టీ కార్యక్రమాల నిర్వహణ, క్షేత్రస్థాయిలో కార్యకర్తల భాగస్వామ్యం, పార్టీని ప్రజల్లో మరింత బలోపేతం చేసే అంశాలపై ఇరువురి మధ్య చర్చ జరిగింది. కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం ఆశయాలు, రాష్ట్ర నాయకత్వం చేపడుతున్న కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరూ సమన్వయంతో పనిచేయాలని ఈ సందర్భంగా అభిప్రాయాలు పంచుకున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ మరింత పటిష్టంగా ఎదిగేందుకు తన వంతు కృషి చేస్తానని టీపీసీసీ అధికార ప్రతినిధి సిరాజ్ హుస్సేన్ తెలిపారు.



కరీంనగర్ మహా పాదయాత్రల్ పాల్గొన్న ప్రముఖులు

కరీంనగర్ బ్యూరో, నవంబర్ 23 (జనంసాక్షి) :
బీజేపీ జాతీయ అధ్యక్షులు నితిన్ నబిన్, కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్, రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రామచంద్రరావు, రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జీ సునీల్ బన్సల్, సహ ఇంఛార్జ్ అభయ్ పాటిల్, ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్, ముథోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్, ఎమ్మెల్సీలు మల్క కొమరయ్య, అంజిరెడ్డి, మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు, మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభ, బీజేపీ కరీంనగర్ ఇంఛార్జీ భండారి శాంతి కుమార్, ఎస్సీ మోర్చా జాతీయ నాయకులు ఎస్.కుమార్, కరీంనగర్ జిల్లా అధ్యక్షులు సాయిని మల్లేశం, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధులు సంగప్ప, కప్పర హరి ప్రసాద్ తదితరులు.

చిగురుమామిడి నూతన ఏఎస్ఐగా ఎల్లయ్య గౌడ్ బాధ్యతల స్వీకరణ

చిగురుమామిడి నవంబర్ 23 (జనంసాక్షి):

చిగురుమామిడి పోలీస్ స్టేషన్ నూతన ఏఎస్ఐగా ఎల్లయ్య గౌడ్ సోమవారం అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. స్టేషన్‌కు విచ్చేసిన ఆయనకు పోలీస్ సిబ్బంది పుష్పగుచ్ఛాలు అందించి ఘనంగా స్వాగతం పలికి,శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఏఎస్ఐ ఎల్లయ్య గౌడ్ మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు.ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటానని ఆయన పేర్కొన్నారు. బాధితులు స్వీకరించిన అనంతరం ఎస్సై జగదీశ్వర్ తోపాటు ఉన్నతాధికారులను కలుస్తున్నట్లు చెప్పారు. ఇంతకుముందు బెజ్జంకి, తిమ్మాపూర్ మానకొండూరు తదితర పోలీస్ స్టేషన్లో పనిచేసినట్లు పేర్కొన్నారు.

కామారెడ్డి జిల్లాలో 24 వారాలపాటు ట్రైనీ డిఎస్పీల శిక్షణ

నలుగురు యువ పోలీస్ అధికారులకు క్షేత్రస్థాయి విధులపై అవగాహన



కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 23 (జనం సాక్షి)

కామారెడ్డి జిల్లాలో నలుగురు ట్రైనీ డీఎస్పీలు 24 వారాల పాటు జిల్లా స్థాయి ప్రాక్టికల్ శిక్షణ పొందనున్నారు. ట్రైనీ డీఎస్పీలు ఎం. సూర్య ప్రకాష్ రెడ్డి, వి. అర్జున్ కుమార్, డి. సౌమ్య, ఎం. కవిత సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ ఎం. రాజేష్ చంద్ర, ఐపీఎస్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా వారు నవంబర్ 23, 2026 నుంచి మే 9, 2027 వరకు శిక్షణ పొందనున్నారు. శిక్షణలో భాగంగా జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్లు, పోలీస్ కార్యాలయాలను సందర్శించి పోలీస్ శాఖ పనితీరు, కానిస్టేబుల్ స్థాయి నుంచి ఉన్నతాధికారుల వరకు నిర్వహించే విధులు, బాధ్యతలపై క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించనున్నారు. అలాగే జిల్లా కలెక్టర్ కార్యాలయం, న్యాయస్థానాల్లో జరిగే కార్యకలాపాలు, పరిపాలనా విధానాలను కూడా తెలుసుకోనున్నారు.

మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలుగా ఆకుల కల్పన



జనంసాక్షి నవంబర్ 23 గాంధారి:

కామారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలుగా గాంధారి మండల కేంద్రానికి చెందిన ఆకుల కల్పన నియమితులయ్యారు. ఈ మేరకు మహిళా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ గాంధీభవన్ లో నియామక పత్రాన్ని సోమవారం అందచేశారు. పార్టీ శ్రేయస్సుకు కృషి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఆకుల కల్పన మాట్లాడుతూ తన పై ఎంతో నమ్మకం ఉంచి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా నియమించినందుకు కాంగ్రెస్ శ్రేణులకు ఆకుల కల్పన ధన్యవాదములు తెలిపారు.కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు జిల్లాలో మహిళా కాంగ్రెస్ పటిష్టతకు కృషి చేస్తానని అన్నారు. సభ్యత్వం నమోదుతో పాటు పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోనికి తీసుకెళ్తానన్నారు. తనను కామారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా నియమానికి కృషి చేసిన రాష్ట్ర అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు, జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మీకాంత్ రావు, ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ షబ్బీర్ అలీ, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మల్లికార్జున్, జిల్లాకు చెందిన పార్టీ శ్రేణులకు కృతజ్ఞతలు తెలిపారు. గాంధీ భవన్ లో ఆకుల కల్పనకు రాష్ట్ర అధ్యక్షారాలిచే నియామక పత్రం అందచేసిన కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మల్లికార్జున్, ఎల్లారెడ్డి నియోజక వర్గ మహిళా కాంగ్రెస్ నాయకురాలు అరుణ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, గాంధారి మాజీ ఎంపిపి ఆకుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

గుట్టలో మట్టి తవ్వకాలను అడ్డుకోవాలి.. ప్రకృతి సంపదను కాపాడాలి

- తాసిల్దార్ కు వినతి పత్రం సమర్పించిన రానాపూర్ సర్పంచ్

మంథని, నవంబర్ 23 (జనంసాక్షి) :

ఎలుకలపల్లి నుండి కన్నాల వరకు నిర్మించ తలపెట్టిన డబుల్ రోడ్డు నిర్మాణం కోసం రానాపూర్ గుట్టలోని మట్టిని తీసు కు పోకుండా, ఆ ప్రకృతి సంపదను కాపాడాలని కోరుతూ.. సోమ వారం గ్రామ సర్పంచ్ ఇటుకల స్రవంతి శ్రీకాంత్ పాలకుర్తి తాసిల్దార్ సుదాటి కోటేశ్వరరావు కు వినతి పత్రం సమర్పించారు. రాణాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని ఐకెపి సెంటర్ వద్ద గల గ్రామ గుట్ట నుండి మట్టిని తీసుకుపోవడానికి కాంట్రాక్టర్ ప్రయత్నిస్తున్నారని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఆ గుట్ట స్వచ్ఛతకు ప్రతీకగా, సమ్మక్క సారలమ్మ జాతరకు, ప్రజల సంస్కృతికి, పర్యావరణానికి సంబంధించిన అంశమని తెలిపారు. గ్రామంలోని పశువులకు సైతం ఈ గుట్ట పశుగ్రాసం అందిస్తుందని పేర్కొన్నారు. ఈ గుట్ట నుండి మట్టి తీసుకుపోకుండా అడ్డుకోవాలని, ప్రకృతి సంపదను కాపాడాలని తాసిల్దార్ ని వినతి పత్రం ద్వారా విజ్ఞప్తి చేశారు.



ప్రజల సమస్యలకు మద్దతుగా పాదయాత్ర

వ్యాపారులతో మాట్లాడిన ఈఆర్ ఫౌండేషన్ చైర్మన్, సీపి ఈరవత్రి రాజశేఖర్..

మున్సిపల్ కార్యాలయాన్ని తరలించవద్దని ఏసిపి, కమిషనర్ కు వినతి..



ఆర్మూర్,నవంబర్ 23(జనంసాక్షి): ఆర్మూర్ పాత బస్టాండ్ లో నెలకొన్న ప్రజల సమస్యలపై మద్దతుగా నిలుస్తూ ఈఆర్ ఫౌండేషన్ చైర్మన్,సీఏ రాజశేఖర్ పాదయాత్ర గా బయలుదేరి వ్యాపారులు, దుకాణదారులు, చిరు వ్యాపారులతో కలిసి మాట్లాడారు.పరిష్కారం దిశగా ఆర్మూర్ మున్సిపల్ కార్యాలయాన్ని యధా స్థానంలో ఉంచాలని,ఆర్టీసీ పాత బస్టాండ్ ను పునరుద్ధరించి బస్సు సౌకర్యాన్ని కల్పించాలని,ఆటో డ్రైవర్ల కష్టాలను తెలుపుతూ మున్సిపల్ కమిషనర్ శ్రీహరి రాజుకు,ఏసిపి వెంకటేశ్వర్ రెడ్డి కి వారి కార్యాలయంలో సోమవారం మెమోరాండం అందజేశారు. ముందుగా ఆర్మూర్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ మున్సిపల్ కార్యాలయం తరలిస్తే ఏళ్ల తరబడి నుండి జీవనోపాధితో సాగుతున్న కుటుంబాలు రోడ్డున పడతాయన్నారు.గతంలో లాగా పాత బస్టాండుకు బస్సు సౌకర్యం కల్పిస్తే దుకాణదారులు, వ్యాపారులు,చిరు వ్యాపారుల జీవితాలు బాగుపడతా యన్నారు. పాత బస్టాండ్ చుట్టూ మల్టీ లెవెల్ షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించాలన్నారు.గోల్ బంగ్లా నుండి పెర్కిట్ బైపాస్ కు ప్రత్యామ్నాయ రహదారిని పరిశీలించాలని కోరారు.చేనేత కార్మికులను కలిసి వారి సమస్యలను తెలుసుకున్నారు. చేనేతరంగాన్ని,చేనేత కార్మికులను ప్రోత్సహించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలన్నారు.గోల్ బంగ్లా నుండి పాత బస్టాండ్ వరకు చేపట్టిన ప్రజ సమస్యల పాదయాత్రకు విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.ఆయన వెంట అర్గుల్ సురేష్,రామ్ ప్రసాద్, నూకల శేఖర్,గడ్డం కృష్ణారెడ్డి,దోమల శ్రీనివాస్,ఈరవత్రి సురేందర్,జీవన్, ఇస్తాకుద్దిన్, కాకతీయ శ్రీను,నారా గౌడ్,ఓమ్ ట్రేడర్స్ గంగా మోహన్,రజనీష్ కిరాడ్,విటోబా శేఖర్,కర్తన్ నవీన్,అబ్దుల్ అలీమ్,బ్యాంకు నవీన్,టైలర్ వినోద్, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.



ఇంటర్మీడియట్ రద్దు ఆలోచనపై

ప్రభుత్వం పునరాలోచించాలి

విద్యావేత్తలు, నిపుణులతో చర్చించిన తర్వాతే నిర్ణయం తీసుకోవాలి: కంచర్ల రవి గౌడ్

సిరిసిల్ల టౌన్ నవంబర్ 23 (జనంసాక్షి)

రాష్ట్రంలో ఇంటర్మీడియట్ విద్యా వ్యవస్థను రద్దు చేయాలనే ప్రభుత్వ ఆలోచనపై బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకుడు కంచర్ల రవి గౌడ్ ఆందోళన వ్యక్తం చేశారు. సిరిసిల్లలోని తెలంగాణ భవన్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడి ఉన్న ఇంత కీలకమైన అంశంపై విద్యావేత్తలు, విద్యా నిపుణులు, అధ్యాపక సంఘాలు, విద్యార్థి సంఘాలతో సంప్రదింపులు జరపకుండా ప్రభుత్వం ముందుకు వెళ్లడం సరికాదని అన్నారు.విద్యా వ్యవస్థలో మార్పులు తీసుకురావడానికి ముందు క్షేత్రస్థాయిలో పరిస్థితులను అధ్యయనం చేయాలని, విద్యార్థులు, తల్లిదండ్రులు, అధ్యాపకుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవాలని సూచించారు. ఇంటర్మీడియట్ వ్యవస్థ రద్దు వల్ల విద్యార్థుల విద్యాభ్యాసం, ఉన్నత విద్యా అవకాశాలపై ఎలాంటి ప్రభావం పడుతుందో సమగ్రంగా పరిశీలించాల్సిన అవసరం ఉందన్నారు.ఇంటర్మీడియట్ విద్య అనేది విద్యార్థుల ఉన్నత విద్యకు పునాది వంటి కీలకమైన దశ అని పేర్కొన్నారు. అలాంటి వ్యవస్థపై తొందరపాటు నిర్ణయాలు తీసుకోకుండా అన్ని వర్గాలతో విస్తృతంగా చర్చించి, విద్యార్థులకు ప్రయోజనం కలిగించే విధంగా నిర్ణయాలు తీసుకోవాలని కోరారు.రాష్ట్ర ప్రభుత్వం ఇంటర్మీడియట్ రద్దు ఆలోచనపై పునరాలోచన చేయాలని, విద్యావేత్తలు, విద్యా నిపుణులు, అధ్యాపక సంఘాలు, విద్యార్థి సంఘాలతో సమగ్ర చర్చ నిర్వహించిన తర్వాతే భవిష్యత్తు కార్యాచరణను ప్రకటించాలని కంచర్ల రవి గౌడ్ డిమాండ్ చేశారు. విద్యార్థుల భవిష్యత్తు, విద్యా హక్కుల పరిరక్షణే బీఆర్ఎస్వీ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. సమావేశంలో నాయకులు మట్టి శ్రీనివాస్, ఆరెల్లి వినయ్,మారం కార్తికేయ పటేల్,వి. రిషి కుమార్, కె. విష్ణు, కె. సాయితేజ, బి. యశ్వంత్, కె. జశ్వంత్, వి. అక్షయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



కల్యాణ లక్ష్మి చెక్ ను అందజేసిన సర్పంచ్ శైలేందర్

కమ్మర్ పల్లి నవంబర్ 23(జనంసాక్షి)

మండలంలోని ఉప్లూర్ గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యాలయంలో సోమవారం కళ్యాణ లక్ష్మి చెక్ ను గ్రామ సర్పంచ్ ఏనుగందుల శైలందర్ చేతుల మీదుగా లబ్ధిదారులైన బైండ్ల తిరుమల కి అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ ఏనుగందుల శైలేందర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన లో భాగంగా రాష్ట్ర అభివృద్ధికి, నిరుపేదల సంక్షేమనికి నిరంతరం కృషి చేస్తుంది, అలాగే బాల్కొండ నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ సంక్షేమ పథకాలు ప్రజలకు అందేలా చేస్తున్న కాంగ్రెస్ పార్టి బాల్కొండ నియోజకవర్గ ఇంచార్జ్ ముత్యాల సునిల్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ తక్కురి శేఖర్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు డాక్టర్ నరేష్,ఇందిరమ్మ కమిటీ మెంబెర్ ఎనేడ్ల గంగారెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సాదుల్ల,క్రాంతి రెడ్డి,బైండ్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మైనారిటీ యువతకు ఉచిత నైపుణ్య శిక్షణ..

ఉద్యోగ అవకాశాలు

ఆరు కోర్సుల్లో శిక్షణ.. ఒక్కో కోర్సుకు 60 సీట్లు

దరఖాస్తులకు రేపే చివరి తేదీ

కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 23 (జనంసాక్షి):

మైనారిటీ యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు తెలంగాణ మైనారిటీస్ స్టడీ సర్కిల్ అండ్ కెరీర్ కౌన్సెలింగ్ సెంటర్ ఆధ్వర్యంలో ఉచిత నైపుణ్యాభివృద్ధి శిక్షణా కోర్సులు ప్రారంభించనున్నట్లు జిల్లా మైనారిటీల సంక్షేమశాఖ అధికారి డా.యం. శశి కుమార్ తెలిపారు. తెలంగాణ ప్రభుత్వ మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి అర్హులైన మైనారిటీ యువత నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు పేర్కొన్నారు. ఎలక్ట్రిక్ మెహికల్ (ఈవీ) నైపుణ్య శిక్షణ, సైబర్ సెక్యూరిటీ (ఎస్ఓసీ, డీఎఫ్ఐఆర్) బాలికలకు ప్రత్యేకంగా, జనరల్ కేటగిరీకి సైబర్ సెక్యూరిటీ, ప్రాథమిక కంప్యూటర్లు? సాఫ్ట్ స్కిల్స్?వ్యక్తిత్వ వికాసం, కంప్యూటర్లు? డేటా అనలిటిక్స్, మెడికల్ కోడింగ్?బిల్లింగ్ కోర్సుల్లో శిక్షణ అందించనున్నట్లు వివరించారు. ప్రతి కోర్సులో 60 సీట్లు మాత్రమే అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ముస్లిం, క్రైస్తవ, సిక్కు, జైన, పార్సీ, బౌద్ధ మతాలకు చెందిన అర్హులైన తెలంగాణ యువత www.tgmscccc.com వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్‌కు నవంబర్ 24 చివరి తేదీ కావడంతో అర్హులు వెంటనే దరఖాస్తు చేసుకుని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మరిన్ని వివరాలకు హైదరాబాద్‌లోని తెలంగాణ మైనారిటీస్ స్టడీ సర్కిల్‌ను 040-23236112, 9059050062 నంబర్లలో సంప్రదించవచ్చని తెలిపారు.

రుద్రంగిలో స్వామివారి కళ్యాణంలో అపశృతి

భక్తులపై కంకణాలు విసిరిన పూజారులు

రుద్రంగి నవంబర్ 23 (జనంసాక్షి)

రుద్రంగి మండల కేంద్రంలో అత్యంత భక్తిశ్రద్ధలతో, వైభవంగా జరగాల్సిన స్వామివారి కళ్యాణ మహోత్సవంలో తీవ్ర అపశృతి చోటుచేసుకుంది. ఆలయ కమిటీ సభ్యులు, పూజారుల నిర్లక్ష్యం కారణంగా పవిత్రమైన కార్యక్రమం కాస్తా రసాభాసగా మారింది.కళ్యాణం అనంతరం భక్తులకు పవిత్రంగా అందించాల్సిన కంకణాలను ఆలయ కమిటీ సభ్యులు అత్యంత నిర్లక్ష్యంగా భక్తులపైకి విసిరారు. కంకణాలు పట్టుకోవడానికి భక్తులు ఒక్కసారిగా ఎగబడటంతో అక్కడ తోపులాట జరిగి ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఎంతో నియమ నిష్ఠలతో, భక్తితో కంకణాలను భక్తుల చేతికి అందించాల్సిన పూజారులు, నిర్వాహకులు ఇలా బాధ్యతారాహిత్యంగా వ్యవహరించడంపై స్థానికులు, భక్తులు తీవ్ర స్థాయిలో మండిపడుతున్నారు.కళ్యాణానికి



భారీగా భక్తులు తరలివస్తారని తెలిసినా, కనీస ఏర్పాట్లు చేయడంలో ఆలయ కమిటీ పూర్తిగా విఫలమైందని భక్తులు ఆరోపిస్తున్నారు. స్వామివారి పవిత్ర కార్యక్రమంలో ఇలాంటి అపశృతి జరగడం బాధాకరమని, బాధ్యులపై ఉన్నతాధికారులు, దేవాదాయ శాఖ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని భక్తులు డిమాండ్ చేస్తున్నారు.

ప్రతిభకు పట్టం కట్టిన శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్

లింగంపేట్ నవంబర్ 23(జనంసాక్షి)

చదువే భవిష్యత్తుకు పునాది అని నిరూపిస్తూ, ప్రతిభావంతులైన పేద విద్యార్థులను ప్రోత్సహించేందుకు శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ ముందుకు వచ్చింది. చదువుకో తెలంగాణ కార్యక్రమాన్ని లింగంపేట్ మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. లింగంపేట్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పదవ తరగతి ఫలితాల్లో పాఠశాల టాపర్ గా నిలిచి ప్రతిభ కనబరిచిన విద్యార్థి చల్ల లక్ష్మణ్ యాదవ్ ను ఘనంగా సన్మానించారు. శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ ప్రతినిధులు అతనికి రూ. 10,000 నగదు చెక్కును అందజేసి అభినందించారు. అలాగే ఈ సందర్భంగా 2026-2027 విద్యా సంవత్సరానికి సంబంధించిన చదువుకో తెలంగాణ పోస్టర్ ను అతిథులు ఆవిష్కరిం చారు. అనంతరం శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ ప్రతినిధులు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత విద్యార్థులు కూడా చదువులో రాణించి, ఉన్నత లక్ష్యాలను సాధించాలని, నిర్వాహ కులు ఆకాంక్షిస్తున్నామని అన్నారు. విద్యార్థులు కష్టపడి చదివితే ఏదైనా సాధించవచ్చని, లక్ష్మణ్ యాదవ్ ను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొండ రవీందర్



పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిద్దిక్ , ఉపాధ్యాయ బృందం తోపాటు, , శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ ఏరియా మేనేజర్ శంకర్ నాయిని , శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ ఉద్యోగులు మున్నూరు భరత్, రవీందర్, నవీన్ తోపాటు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

టీపీసీసీ నూతన ఇన్‌చార్జి బీఎం సందీప్ కుమార్ కు డీసీసీ అధ్యక్షుల ఘన సన్మానం

డీసీసీ అధ్యక్షులతో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో పాల్గొన్న వైద్యుల అంజన్ కుమార్

కరీంనగర్ బ్యూరో, నవంబర్ 23 (జనంసాక్షి) :

కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల నూతన ఇన్‌చార్జి బీఎం సందీప్ కుమార్ కు గాంధీ భవన్‌లో రాష్ట్రంలోని అన్ని జిల్లాల డీసీసీ 39 మంది అధ్యక్షులు ఘన స్వాగతం, కరీంనగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ కమిటీ సిడిసిసి అధ్యక్షుడు వైద్యుల అంజన్ కుమార్ ఇతర డీసీసీ అధ్యక్షులతో కలిసి పాల్గొని నూతన ఇన్‌చార్జిని సన్మానించారు. అనంతరం బీఎం సందీప్ కుమార్, ఏఐసీసీ సెక్రెటరీ సచిన్ సావంత్ సిడబ్ల్యూసీ నెంబర్ వంశీచంద్రెడ్డి లు, రాష్ట్రంలోని డీసీసీ, సిడిసిసిలు అధ్యక్షులందరితో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వైద్యుల అంజన్ కుమార్ పాల్గొని పార్టీ సంస్థాగత బలోపేతం,



కరీంనగర్ కార్పొరేషన్ లో కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాల నిర్వహణ, క్షేత్రస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయడం, రానున్న రోజుల్లో చేపట్టాల్సిన కార్యాచరణ తదితర అంశాలపై జరిగిన చర్చల్లో భాగస్వాములయ్యారు.

ఘోర రోడ్డు ప్రమాదం

ఒకరు మృతి, ఇద్దరికి తీవ్ర గాయాలు

బదనకల్ గ్రామానికి చెందిన ముగ్గురు యువకులను ఢీకొట్టిన గుర్తుతెలియని వాహనం

ప్రమాదంలో ఒక యువకుడి చేయి తెగి దూరంగా పడినట్లు సమాచారం

ముస్తాబాద్ నవంబర్ 23 (జనంసాక్షి)



ముస్తాబాద్ మండలంలోని సిద్దిపేట ప్రధాన రహదారిపై బదనకల్ గ్రామ శివారులోని వెంకయ్య కుంట వద్ద ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. బదనకల్ గ్రామం నుంచి ముస్తాబాద్ వైపు వెళ్తున్న ముగ్గురు యువకులను గుర్తుతెలియని వాహనం ఢీకొట్టినట్లు స్థానికులు తెలిపారు.ఈ ప్రమాదంలో బదనకల్ గ్రామానికి చెందిన కస్తూరి మణి మృతి చెందగా, భరత్, జశ్వంత్ తీవ్ర గాయాలపాలయ్యారు. ప్రమాద తీవ్రతకు ఒక యువకుడి చేయి తెగి దూరంగా పడిపోయినట్లు సమాచారం. తీవ్రంగా గాయపడిన ఇద్దరిని మెరుగైన వైద్యం కోసం ఆసుపత్రికి తరలించారు.ప్రమాదానికి కారణమైన గుర్తుతెలియని వాహనం వివరాలు తెలియాల్సి ఉండగా, ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

రాజకీయంగా దెబ్బతీయాలని చూస్తే సహించేది లేదు

- తప్పుడు ఆరోపణలతో బద్నాం చేయాలని కొందరి ప్రయత్నం
- కొదురుపాక ఉపసర్పంచ్ కోదాటి తిరుపతిరావు



సుల్తానాబాద్,నవంబర్ 23 (జనంసాక్షి) :

రాజకీయంగా తనను దెబ్బతీయాలనే ఉద్దేశంతో కొందరు తప్పుడు ఆరోపణలు చేస్తూ బద్నాం చేయాలని చూస్తున్నారని సుల్తానాబాద్ మండలం కొదురుపాక గ్రామ ఉపసర్పంచ్ కోదాటి తిరుపతిరావు ఆరోపించారు. గ్రామపంచాయతీ ఆవరణలో ఎలాంటి పుట్టినరోజు వేడుకలు నిర్వహించలేదని స్పష్టం చేశారు. గ్రామపంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో కేక్ కట్ చేయాలన్న వారి కోరిక మేరకు పంచాయతీకి కొంత దూరంలో కేక్ కట్ చేశామని తెలిపారు. ఈ విషయాన్ని వక్రీకరించి తప్పుడు ప్రచారం చేయడం సరికాదన్నారు. కొందరు వ్యక్తులు వెనుక ఉండి రాజకీయంగా తనను దెబ్బతీయాలని ప్రయత్నిస్తున్నారని, ఇలాంటి ఆరోపణలకు తాను భయపడేది లేదని పేర్కొన్నారు. తనపై అసత్య ప్రచారం చేస్తే సహించేది లేదని ఉపసర్పంచ్ కోదాటి తిరుపతిరావు హెచ్చరించారు.

మంచు తగ్గిన తర్వాతే ప్రయాణాలు కొనసాగించాలి

- రాజన్న భక్తులకు పోలీసుల సూచన
- పొగమంచు తీవ్రత నేపథ్యంలో వాహనదారులు, భక్తులు అప్రమత్తంగా ఉండాలి:సీఐ వీరప్రసాద్

వేములవాడ(జనంసాక్షి):

దట్టమైన మంచుతో పొంచి ఉన్న ప్రమాదాలు.. మంచు తగ్గిన తర్వాతే ప్రయాణాలు కొనసాగించాలని ,గత వారం రోజులుగా విపరీతమైన పొగమంచు కురుస్తున్న నేపథ్యంలో వేములవాడ పట్టణ ప్రజలతో పాటు శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి దర్శనానికి వచ్చే భక్తులు ప్రయాణాల విషయంలో అత్యంత జాగ్రత్తలు వహించాలని వేములవాడ పట్టణ సీఐ వీరప్రసాద్ విజ్ఞప్తి చేశారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పోలీసు శాఖ ఆధ్వర్యంలో ట్రాఫిక్ నియంత్రణ, రోడ్డు భద్రతపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రస్తుతం పవిత్ర కార్తీక మాసం కావడంతో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి రాజన్న దర్శనానికి వేలాదిగా భక్తులు తరలివస్తున్నారని, దీంతో పట్టణంలో విపరీతమైన రద్దీ నెలకొందని పేర్కొన్నారు. అయితే చాలామంది భక్తులు తెల్లవారుజామునే ప్రయాణాలు సాగిస్తుండటం, అదే సమయంలో దట్టమైన పొగమంచు కమ్ముకోవడంతో రహదారులు సరిగ్గా కనిపించక గత రెండు మూడు రోజులుగా అక్కడక్కడ చిన్నపాటి రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని వాహనదారులు, భక్తులు అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. పొగమంచు తీవ్రత ఎక్కువగా ఉన్న సమయంలో ప్రయాణాలను వాయిదా వేసుకుని, అవసరమైతే మార్గమధ్యలో కాసేపు ఆగి, ఉదయం వేళ మంచు పూర్తిగా తగ్గిన తర్వాతే ప్రయాణం కొనసాగించాలని కోరారు. ప్రయాణ సమయంలో మంచు పరిస్థితులను తప్పనిసరిగా గమనిస్తూ నిబంధనలు పాటించి సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని పట్టణ సీఐ వీరప్రసాద్ భక్తులకు, ప్రజలకు పిలుపునిచ్చారు.



విధులు నిర్లక్ష్యం చేస్తున్న వెటర్నరీ డాక్టర్ పై చర్య తీసుకోవాలని ప్రజావాణిలో ఫిర్యాదు

సుల్తానాబాద్,నవంబర్ 23(జనంసాక్షి) :

మండలంలోని చిన్నకల్వల గ్రామంలో వెటర్నరీ డాక్టర్ ఖాళీగా ఉన్నందున, అట్టి చిన్నకల్వల వెటర్నరీ డాక్టర్ గా సుల్తానాబాద్ డాక్టర్ను ఇన్చార్జిగా నియమించడంతో,ఇన్చార్జి డాక్టర్ సరియైన విధులు నిర్వహించక నిర్లక్ష్యం చేయడం వల్ల, పలు గ్రామాలలో పశువులకు సరైన టీకాలు మందులు ఇవ్వకపోవడంతో పశువులు మరణిస్తున్నాయని, మాజీ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు, యాదవ సంఘం మండల అధ్యక్షులు అర్కు టి పకీర్ యాదవ్, ఓజ్జా సతీష్ యాదవ్ ప్రజావాణిలో ఎంపీడీవో దివ్య దర్శన్ రావుకు ఫిర్యాదు చేశారఇప్పటికైనా ఇన్చార్జి వెటర్నరీ వైద్యులు సమయపాలన పాటించి సకాలంలో పశువులకు టీకాలు వేసి మందులు పంపిణీ చేయాలని వారు డిమాండ్ చేశారు.లేనియెడల ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కాంపౌండర్ కూడా విధులు నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు.



శ్రీఆంజనేయ స్వామి ఆలయంలో

రెండవ కార్తీక్ సోమవార ప్రత్యేక పూజలు



ఎల్లారెడ్డిపేట, నవంబర్ 23, (జనంసాక్షి) :
ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని శ్రీ ఆంజనేయ స్వామి (సద్ది మద్దుల సంఘం) ఆలయంలో రెండవ కార్తీక సోమవారం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వ హించారు. తెల్లవారు జామున లేచి తలంటు స్నానాలు ఆచరించి మహిళలు భక్తిశ్రద్ధలతో ఆలయానికి వెళ్లి రాగి బెంబులతో తెచ్చుకున్న జలాన్ని, తెచ్చుకున్న ఆవుపాలతో శివలింగాన్ని అభిషేకం చేశారు. అనంతరం కార్తీక దీపాలు వెలిగించి స్వామివారిని దర్శించుకుని మొక్కలు చెల్లించుకున్నారు. కార్తీక సోమవారం సందర్భంగా ఓం నమశివాయ నామ స్మరణ తో ఆలయం మహిళలచే మారు మోగింది. వారు శివలింగాన్ని అభిషేకించి రంగురంగుల పూలతో చూడ ముచ్చటగా సుందరంగా మహిళలు అలంకరించారు. నిర్వహకులు భక్తులకు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

కల్తీ కల్లు విక్రయిస్తున్న వ్యక్తిపై పోలీసుల దాడి

60 కల్లు బాటిళ్లు, మొబైల్ ఫోన్ స్వాధీనం

ఎడపల్లి, నవంబర్ 23 (జనంసాక్షి) :
ఎడపల్లి మండలం జాన్కంపేట్ గ్రామంలో నిషేధిత మత్తు పదార్థమైన ఆల్ప్రాజోలం కలిపి కల్తీ కల్లు విక్రయిస్తున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు, ఎడపల్లి ఎస్ఐ ఎం. రమ ఆధ్వర్యంలో, ఏసీపీ బోధన్ అనుమతితో పంచుల సమక్షంలో కల్లు దుకాణంపై సోమవారం పోలీసులు దాడి నిర్వహించారు. ఈ దాడిలో కల్లు దుకాణం నిర్వహిస్తున్న గుర్రం నారాయణ గౌడ్ (68) అనే వ్యక్తి కల్లులో ఆల్ప్రాజోలం కలిపి గ్రామస్థులకు విక్రయిస్తున్నట్లు విచారణలో వెల్లడైంది. సదరు వ్యక్తి కల్లులో ఆల్ప్రాజోలం కలుపుతున్నట్లు అంగీకరించినట్లు పోలీసులు తెలిపారు. అదే సమయంలో కల్లు సేవిస్తున్న ఇద్దరు వ్యక్తులకు మూత్ర పరీక్షలు నిర్వహించగా, వారిద్దరికీ బెంజోడియాజిపైన్స్ పాజిటివ్‌గా నిర్ధారణ అయింది. దీనిపై కేసు నమోదు చేయడం జరిగింది. కల్తీ కల్లు విక్రయాలపై పోలీసులు తదుపరి చట్టపరమైన చర్యలు చేపడుతున్నారు. నిషేధిత మత్తు పదార్థాలు కలిపిన కల్తీ కల్లు విక్రయించడం, సేవించడం ప్రజల ఆరోగ్యానికి తీవ్ర హానికరం. ఇలాంటి అక్రమ కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎడపల్లి ఎస్సై రమ స్పష్టం చేశారు.

క్రీడల్లో రాణిస్తే బంగారు భవిష్యత్తు

❑ ఆల్ఫోర్స్ లో ఘనంగా స్పోర్ట్స్ మీట్
❑ ఆల్ఫోర్స్ అధినేత నరేందర్ రెడ్డి,సిఐ రంజిత్ రావు



సుల్తానాబాద్,నవంబర్ 23(జనంసాక్షి) :
క్రీడారంగంలో రాణిస్తే బంగారు భవిష్యత్తు ఉంటుందని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి, సిఐ రంజిత్ రావు లు అన్నారు. సోమవారం పట్టణంలోని ఆల్ఫోర్స్ పాఠశాలలో విద్యార్థులకు కోకో, కబడ్డీ, వాలీబాల్ క్రీడా పోటీలను ఘనంగా నిర్వహించారు . పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న అధినేత నరేందర్ రెడ్డి, సిఐ రంజిత్ రావు లు మాట్లాడుతూ, చదువుతోపాటు క్రీడలకు సమాన ప్రాధాన్యతని వ్వాలని క్రీడలు కేవలం వినోదం కోసమే కాకుండా శారీరక మానసిక ఆరోగ్యాన్ని పెంపొందిస్తాయని, క్రీడలతో నాయకత్వ లక్షణాలు, జట్టుగా పనిచేసే నైపుణ్యాలు అభివృద్ధి చేస్తాయన్నారు, క్రీడల్లో గెలుపోవటములను సమానంగా తీసుకోవాలన్నారు. ముందుగా విద్యార్థులచే గౌరవ వందనం స్వీకరించిన అనంతరం అతిథులు క్రీడాజ్యోతిని వెలిగించి పోటీలను ప్రారంభించారు.కార్యక్రమంలో ఎస్సై చంద్రకుమార్ ,సీనియర్ క్రీడాకారుడు గాజుల రాజమల్లు తో పాటు ప్రిన్సిపాల్ అధ్యాపక బృందం,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ జీవిత బీమా

❑ ప్రతి కుటుంబానికి ఎంతోభరోసా
❑ ఏడవ వార్డులో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా ప్రారంభం



సుల్తానాబాద్,నవంబర్ 23(జనంసాక్షి) :
సీఎం రేవంత్ రెడ్డి అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ప్రతి కుటుంబానికి ఎంతో భరోసా ఇస్తుందని ఏడవ వార్డు కౌన్సిలర్ ఉట్ల వర ప్రదీప్, మున్సిపల్ కమిషనర్ టి రమేష్, రెండవ వార్డ్ కౌన్సిలర్ గాజుల రాజమల్లు అన్నారు. సోమవారం ఏడవ వార్డు యాదవ నగర్ లో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏడవ వార్డులోని ప్రతి ఇంటికి ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకానికి మున్సిపల్ సిబ్బంది దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏ ప్రభుత్వం చేయని విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం అట్టడుగు పేదల కోసం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతుందని, అందులో భాగంగానే ప్రతి కుటుంబానికి జీవిత బీమా ఉండాలన్న లక్ష్యంతో ఇందిరా గాంధీ జయంతిని పురస్కరించుకొని ఇట్టి పథకాన్ని సీఎం రేవంత్ రెడ్డి సిద్దిపేటలో లాంఛనంగా ప్రారంభించి అన్ని గ్రామాలలో సంబంధిత అధికారులు దరఖాస్తులు స్వీకరిస్తున్నారని స్పష్టం చేశారు. ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఆదేశాల మేరకు ఇట్టి కార్యక్రమాన్ని మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డులలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ టి రమేష్,రెండవ వార్డ్ కౌన్సిలర్ గాజుల రాజమల్లు,ఏడవ వార్డు కౌన్సిలర్ వర ప్రదీప్ తో పాటు వార్డు ప్రజలు మహిళలు మున్సిపల్ సిబ్బంది శివ తో పాటు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

రైతులు ఆరుతడి పంటలపై దృష్టి సారించాలి

- మండల వ్యవసాయ అధికారిని పైడితల్లి

సుల్తానాబాద్,నవంబర్ 23(జనంసాక్షి) :
మండలంలోని,సాంబయ్య పల్లె గ్రామ పంచాయతీ లోఖేతి బచావో అభియాన్ కార్యక్రమం మండల వ్యవసాయ అధికారిని పైడితల్లి ఆధ్వర్యంలో జరిగింది.ఈ సమావేశంలో మండల వ్యవసాయాధికారిని పైడితల్లి మాట్లాడుతూ, నేలను సంరక్షించుకోవాలని,భూసార పరీక్షలు చేయించుకొని సిఫారసులకనుగునంగా ఎరువులు వాడాలని సూచించారు. ప్రస్తుత ఎల్ నినో ప్రభావం దృష్ట్యా రైతులు జొన్న,మొక్క జొన్న,శనగలు,వేరుశనగ, మినుములు,నువ్వులు,పొద్దుతిరుగుడు వంటి ఆరుతడి పంటలవైపు వైపు మొగ్గు చూపాలని కోరారు.వివిధ రకాల ఆరుతడి పంటల విత్తనాలకు సంబంధించిన వివరాలు రైతులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో,వ్యవసాయ విస్తరణ అధికారి ఆనంద్ రావు,గ్రామ సర్పంచ్ గుడికందుల భాగ్యలక్ష్మి, ఉప సర్పంచ్ గ్రామరైతులు పాల్గొన్నారు.

